RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :193 సోమవారం , నవంబర్ 03, 2025, పేజీలు -20 వెల :5/-



## నింగిలోకి దూసుకెళ్లిన ఎల్‌వీఎం3-ఎం5

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్‌వీఎం3-ఎం5' వాహక నౌక శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి దీన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. - మిగతా2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి**

జూబ్లీహిల్స్ బైఎలక్షన్ లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణం మొత్తం ఇప్పుడు ఒక్కటే చెబుతోంది కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయ ఎగరబోతున్నాడు! ఎక్కడ చూసినా నవీన్ యాదవ్ పేరే మార్మోగుతోంది. ప్రజలు చెబుతున్నారు "ప్రజల సమస్యలు తెలుసుకునే నాయకుడు నవీన్ యాదవ్ గెలవాలి ప్రజల మధ్య తిరిగే నాయకుడు జూబ్లీహిల్స్ లో కాలనీ నుంచి కాలనీకి, గల్లీ నుంచి గల్లీకి కాంగ్రెస్ జెండాలు రెపరెపలాడుతున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా నవీన్ యాదవ్ ర్యాలీలకు హాజరవుతూ జయహో కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. గత కొన్నేళ్లలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల కూడా ఓటర్లలో విశ్వాసం పెరిగింది. అందుకే ఈసారి జూబ్లీహిల్స్ ఓటర్లు నవీన్ యాదవ్ కు భారీ మెజార్టీతో గెలుపు కానుక ఇవ్వబోతున్నారని ప్రజల హృదయాలను గెలుచుకున్న నవీన్ యాదవ్



## అల్లు అర్జున్ కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కు అరుదైన గౌరవం దక్కింది. ఇప్పటికే పుష్ప సినిమా మొదటి పార్టుకు గాను ఏకంగా జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు. రెండో పార్టులో తన పాత్రకు గాను తెలంగాణ గద్దర్ అవార్డు గెలుచుకున్నాడు. ఇప్పుడు మరో అవార్డు దక్కింది. ఇండియాలో అత్యుత్తమంగా భావించే దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలింగ్ ఫెస్టివల్ ముంబైలో జరిగింది. ఈ వేడుకల్లో అల్లు అర్జున్ పుష్ప సినిమాలో నటనకు గాను "వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ద ఇయర్"గా బన్నీ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్నాడు. - మిగతా2లో

## భాగ్యనగరంలో భారీ వర్షం..

### లోతట్టు ప్రాంతాలు జలమయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భాగ్యనగరం లో భారీ వర్షం కురుస్తోంది. వర్షం దంచికొడుతోండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోండటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్ స్థంభించిపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. భాగ్యనగరంలోని పంజాగుట్ట, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడబీ బోరబండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, బేగంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని మిగతా2లో



## మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై దాడి..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వివాదంతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండవద్దని పోలీసులు హెచ్చరించారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ తరుణంలో ఆయన వ్యాఖ్యలపై ఉత్కంఠ మిగతా2లో

## కేసీఆర్ హయాంలో చెరువులు, నాళాల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు: ఎంపీ చామల

### 75 శాతం చెరువులు, నాళాలు కబ్జా..

### ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మాజీమంత్రి కేటీఆర్ కు భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హైడ్రాని భూతంలా చూపించే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రాపై కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. గాంధీభవన్‌లో ఎంపీ చామల ఇవాళ (ఆదివారం) మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్లు దండుకోవడం కోసం కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. చెరువులు, నాళాలు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు హైడ్రాను సీఎం రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అడ్డగోలుగా పర్మిషన్లని ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో పర్మిషన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి అయ్యాయని గుర్తుచేశారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. హైదరాబాద్ నగరంలో 600 చెరువులు మిగతా2లో



## జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ.. ప్రకటించిన కవిత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ జాగృతి మరో ప్రకటన చేసింది. జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఫెడరేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా మోరం వీరభద్రరావు, ఉపాధ్యక్షులుగా బుర్ర రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి శ్రీనివాస్, కోశాధికారిగా ఘనపురం దేవేందర్ లను నియమిస్తున్నట్లు జాగృతి అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా స్పష్టం చేశారు. వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ సమాజ -మిగతా2లో

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓ కొత్త పాత్రలో కనిపించారు. బెగుసరాయ్‌లో మత్స్యకారులతో సమావేశమైన ఆయన, కేవలం వారి సమస్యలు వినడానికే పరిమితం కాలేదు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. → మిగతా2లో



## రాజగోపాల్‌రెడ్డికి లైన్ క్లియర్.. మంత్రి పదవి ఖాయం!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చింది. అలాగే మంత్రి పదవులు ఆశించిన బోధన్ సుదర్శన్ రెడ్డికి సలహాదారు పదవి, ప్రేమ్ సాగర్ రావుకు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టింది. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఎప్పటి నుంచే మంత్రి పదవి ఆశిస్తున్న రాజగోపాల్‌కు త్వరలోనే పదవి వరించే అవకాశం ఉంది. కేబినెట్‌లో మరో రెండు ఖాళీలు ఉండగా రాజగోపాల్‌కు పదవి పక్కా అనే చర్చ సాగుతోంది.

## సూపర్ మార్కెట్ లో భారీ పేలుడు.. 23 మంది మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మెక్సికోలో ఘోర ప్రమాదం జరిగింది. సూపర్ మార్కెట్ లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది మరణించగా.. 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సోనోరా రాష్ట్రంలోని హెర్మోసిల్లో మధ్యలో ఉన్న వాల్డో దుకాణంలో పేలుడు జరిగింది. దీంతో భవనంలో ఒక్కసారిగా -2లో



## కొండచరియలు విరిగిపడి 21 మంది మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఆఫ్రికా దేశం కెన్యాలో విషాదం చోటు చేసుకుంది. కొండచరియలు విరిగిపడి 21 మంది మృతి చెందారు. 30 మందికి పైగా గల్లంతవగా వారికి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దక్షిణ కెన్యా ప్రాంతంలోని -మిగతా2లో



## రైలులో బీభత్సం..

### ప్రయాణికులపై కత్తితో దుండగుల దాడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇంగ్లాండ్ లో దారుణం చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి సమయంలో లోకల్ ట్రైన్ లో ఓ దుండగుడు కత్తితో ప్రయాణికులపై దాడి చేశాడు. దీంతో పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఇందులో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు -మిగతా2లో



## ఎల్‌వీఎం3 సిరీస్‌లో ఇది 8వ విజయం




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్‌వీఎం3-మిగతా2లో

## నింగిలోకి దూసుకెళ్లిన ఎల్‌వీఎం3-ఎం5

**-మొదటి పేజీ తరువాయి:** దీన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టనున్నారు. భారత భూభాగం నుంచి ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

## అల్లు అర్జున్ కు దాదా సాహేబ్ ఫాల్కే అవార్డు..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ విషయాన్ని తాజాగా అల్లు అర్జున్ తన సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపాడు. అవార్డు అందుకున్న మిగతా నటీనటులకు కంగ్రాట్స్ తెలిపాడు. తనకు సపోర్టు చేస్తున్న అభిమానులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా థాంక్స్ చెప్పాడు. ఈ అవార్డును తన ఫ్యాన్స్ కు అంకితం చేస్తున్నట్టు ప్రకటించాడు. ఈ పోస్టు చూసిన అభిమానులు బన్నీకి స్పెషల్ విషెస్ చెబుతున్నారు. పుష్ప సినిమాకు ఇప్పటికే చాలా ఇంటర్నేషనల్ అవార్డులు కూడా వచ్చిన సంగతి తెలిసిందే.

## భాగ్యనగరంలో భారీ వర్షం.. లోతట్టు ప్రాంతాలు జలమయం

**-మొదటి పేజీ తరువాయి:** భాగ్యనగరంలోని పంజాగుట్ట, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, యూసఫ్‌గూడబీ బోరబండ, ఖైరతాబాద్, సికింద్రాబాద్, బేగంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వాన కురుస్తోంది. భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. భారీ వాన పడుతున్న క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జీహెచ్‌ఎంసీ అధికారులు సూచించారు.

## జాగృతి టీచర్స్ ఫెడరేషన్ నూతన కమిటీ.. ప్రకటించిన కవిత

**-మొదటి పేజీ తరువాయి:** ఫెడరేషన్ నూతన కమిటీ అధ్యక్షులుగా మోరం వీరభద్రరావు, ఉపాధ్యక్షులుగా బుర్ర రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాడి శ్రీనివాస్, కోశాధికారిగా ఘనపురం దేవేందర్ లను నియమిస్తున్నట్లు జాగృతి అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా స్పష్టం చేశారు. వీరి నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పారు. తెలంగాణ సమాజ అభ్యున్నతి కోసం, నవ తెలంగాణ నిర్మాణం కోసం శ్రమిస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని కవిత తెలిపారు. నూతన కమిటీకి నియమితులైన బాధ్యులు విద్యారంగ వికాసానికి, టీచర్ల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సూపర్ మార్కెట్ లో భారీ పేలుడు..

**-మొదటి పేజీ తరువాయి:** మెక్సికోలో ఘోర ప్రమాదం జరిగింది. సూపర్ మార్కెట్ లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది మరణించగా.. 11 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సోనోరా రాష్ట్రంలోని హెర్మోసిల్లో మధ్యలో ఉన్న వాల్డో దుకాణంలో పేలుడు జరిగింది. దీంతో భవనంలో ఒక్కసారిగా భారీ మంటలు చెలరేగాయి, దట్టమైన పొగలు వ్యాపించాయి. మార్కెట్ ముందు కారు తగలబడింది. స్థానికుల సమాచారంతో ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. గాయాలైన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. మృతుల్లో 8 మంది మైనర్లు, ఇద్దరు గర్భిణులు,వృద్ధులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు.

## కొండచరియలు విరిగిపడి 21 మంది మృతి

**-మొదటి పేజీ తరువాయి:** ఆఫ్రికా దేశం కెన్యాలో విషాదం చోటు చేసుకుంది. కొండచరియలు విరిగిపడి 21 మంది మృతి చెందారు. 30 మందికి పైగా గల్లంతవగా వారికి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దక్షిణ కెన్యా ప్రాంతంలోని మారాక్‌వెట్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండడంతో కొండచరియలు విరిగిపడ్డాయని దేశ అంతర్గత వ్యవహారాల మంత్రి వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. కెన్యాలో ప్రస్తుతం వర్షాకాలం కావడంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## అర్హులైన వీర శివ లింగాయత్లకు ప్రభుత్వ పథకాలు ఎంపీ సురేష్ శేఖర్

సంగారెడ్డి నవంబర్ 02 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి ప్రతినిధి



జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ ఆదివారం సంగారెడ్డి మండలం కలబుగుర్ పరిధిలోని మంజీరా డ్యాం వద్ద వీర సేవ లింగయ్య సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మాట్లాడుతూ, అర్హులైన వీరశైవ లింగాయత్లకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్లాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

## కేసీఆర్ హయాంలో చెరువులు, నాళాల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదు

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ, హైదరాబాద్‌లో 75 శాతం చెరువులు, నాళాలు కబ్జాకు గురైనట్లు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ నివేదిక ఇచ్చిందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 600 చెరువులు ఉంటే బీఆర్ఎస్ హయాంలో 44 చెరువులు మొత్తం ఎలా మాయం అయ్యాయని నిలదీశారు. 127 చెరువులు సగానికి సగం కబ్జాకు గురి అయ్యాయని చెప్పుకొచ్చారు. కేటీఆర్ పదేళ్లు మున్సిపల్ శాఖామంత్రిగా ఉండి చెరువులు, నాళాల కబ్జాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వాకంతోనే అమాయకులు వెళ్లి హైడ్రా బారిన పడ్డారని తెలిపారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. శేరిలింగంపల్లి, హఫీజ్‌పేట్‌లో 39 ఎకరాల ప్రభుత్వ భూమిని వసంత కృష్ణప్రసాద్ కబ్జా చేసి బిల్డింగులు కడితే 29 ఎకరాల్లో హైడ్రా ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని కాపాడిందని గుర్తుచేశారు. హైడ్రా వచ్చిన తర్వాత 500 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిందని ఉద్ఘాటించారు. 360 చెరువుల్లో కబ్జాలను హైడ్రా తొలగించిందని వివరించారు. 20 నాళాల మీద ఆక్రమణలు, 38 పార్కుల కబ్జాలను హైడ్రా తొలగించిందని పేర్కొన్నారు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.

**ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది :చామల కిరణ్ కుమార్ రెడ్డి**

'దేవరయాంజాల్‌లో ప్రభుత్వ భూమిని, అప్రోచ్ రోడ్లను హైడ్రా కాపాడింది. గచ్చిబౌలిలో సంధ్యా శ్రీధర్‌రావు అనే వ్యక్తి ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 162 ఫ్లాట్ ఓనర్ల భూములను బెదిరించి కబ్జా చేస్తే హైడ్రా కాపాడింది. హైడ్రా ప్రజలను ఇబ్బంది పెట్టడానికి వచ్చింది కాదు. తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అధికార దుర్వినియోగం బయటపెట్టడం కోసం హైడ్రా ఏర్పడింది. హైదరాబాద్ నగరం వరద ముంపునకు గురి కాకుండా ఉండటం కోసం హైడ్రా కృషి చేస్తోంది. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, లండన్ చేస్తామని కేసీఆర్ హయాంలో ప్రజలను మభ్యపెట్టారు. హైదరాబాద్ నగరంలో ఉన్న నాళాల్లో మట్టిని సైతం బీఆర్ఎస్ హయాంలో తీయలేదు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం హైడ్రా గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు. హైడ్రాతో లబ్ధి పొందిన ప్రజలు బయటకు వచ్చి మాట్లాడాలి' అని చామల కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌పై దాడి.. 144 సెక్షన్ అమలు

**-మొదటి పేజీ తరువాయి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వివాదంతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. ప్రజలు గుంపులు, గుంపులుగా ఉండవద్దని పోలీసులు హెచ్చరించారు. సాయంత్రం 5 గంటలకు పార్టీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ తరుణంలో ఆయన వ్యాఖ్యలపై ఉత్కంఠ నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరుగకుండా పార్టీ కార్యాలయం వద్ద పోలీస్ బలగాలు భారీగా మోహరించాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రేగా కాంతారావు విజయం సాధించి కొద్దికాలం తరువాత బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లారు. ఆ సమయంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంతారావు.. బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుగా మార్చారు. దీనిపై అప్పట్లోనే కాంగ్రెస్ కార్యకర్తలు రేగాకాంతారావు తీరుపై మండిపడ్డారు. ప్రస్తుతం గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన రేగా కాంతారావు ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పాయం వేంకటేశ్వర్లు గెలుపొందారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో మళ్లీ కార్యాలయ వివాదం తెరమీదకు వచ్చింది. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం ఆఫీసు వద్దకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు.. ఫర్నీచర్ ధ్వంసం చేసి నిప్పంటించారు. అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది.. ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

## చెరువులో దిగి చేపల వల లాగిన రాహుల్ గాంధీ

**-మొదటి పేజీ తరువాయి:** వీఐపీ పార్టీ అధ్యక్షుడు ముఖేశ్ సహానీతో కలిసి రాహుల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం తన అనుభవాలను పంచుకుంటూ, "ఈ రోజు బెగుసరాయ్‌లోని మత్స్యకార సోదరులను కలవడం ఎంతో ఆనందంగా ఉంది. వారి పని ఎంత ఆసక్తికరంగా ఉంటుందో, దానితో ముడిపడి ఉన్న సమస్యలు, పోరాటాలు కూడా అంతే తీవ్రమైనవి" అని పేర్కొన్నారు. "ప్రతికూల పరిస్థితుల్లోనూ వారి కఠోర శ్రమ, అభిరుచి, వ్యాపారంపై వారికి ఉన్న లోతైన అవగాహన ఎంతో స్ఫూర్తిదాయకంగా అనిపించింది" అని రాహుల్ గాంధీ వివరించారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారి హక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## రైలులో బీభత్సం.. ప్రయాణికులపై కత్తితో దుండగుల దాడి

**-మొదటి పేజీ తరువాయి:** ఇంగ్లాండ్ లో దారుణం చోటుచేసుకుంది. శనివారం అర్ధరాత్రి సమయంలో లోకల్ ట్రైన్ లో ఓ దుండగుడు కత్తితో ప్రయాణికులపై దాడి చేశాడు. దీంతో పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. ఇందులో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. శనివారం అర్ధరాత్రి కేంబ్రిడ్జి యూనివర్సిటీ సమీపంలోని హంటింగ్ డన్ రైల్వే స్టేషన్ నుంచి రైలు లండన్కు వెళ్తుండగా ఓ దుండగుడు ప్రయాణికులపై కత్తితో దాడి చేశాడు. దాడిలో గాయపడ్డ ప్రయాణికులు భయంతో హాహాకారాలు చేశారు. మరికొందరు ప్రాణభయంతో టాయిలెట్లలో దాక్కున్నారు. కత్తిపోట్ల కారణంగా ప్రయాణికుల రక్తంతో రైలు బోగీ తడిసిపోయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పొడవాటి కత్తితో దుండగుడిని చూశామని, కత్తితో విచక్షణారహితంగా ప్రయాణికులపై దాడి చేశాడని పలువురు ప్రయాణికులు పేర్కొన్నారు. ప్రయాణికుల సమాచారంతో వెంటనే హంటింగ్ డన్ స్టేషన్ చేరుకున్న పోలీసులు.. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. కత్తిపోట్లకు గురైన ప్రయాణికులను అంబులెన్స్ లలో ఆసుపత్రికి తరలించారు. బ్రిటిష్ ట్రాన్స్‌పోర్ట్ పోలీసులు కూడా కత్తిపోట్లను అత్యంత భయంకరమైన దాడిగా ప్రకటించారు. ఈ దాడి వెనుక ఉగ్రవాద కోణం ఉందా అనే దిశగా విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎల్‌వీఎం 3 సిరీస్‌లో ఇది 8వ విజయం

**-మొదటి పేజీ తరువాయి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఆదివారం కీలక రాకెట్ ప్రయోగం చేపట్టింది. 'సీఎంఎస్-03' ఉపగ్రహంతో కూడిన 'ఎల్‌వీఎం3-ఎం5'(LVM3 M5,) వాహక నౌక శ్రీహరికోట నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి దీన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. దీన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టింది. భారత భూభాగం నుంచి ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది. ఈ ప్రయోగంపై ఇస్రో ఛైర్మన్ నారాయణన్ కీలక కామెంట్స్ చేశారు. 'ఎల్‌వీఎం3-ఎం5' రాకెట్ %జమీా%-05 శాటిలైట్ ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ అన్నారు. ఇది ఎల్ వీఎం సిరీస్ లో 8వ విజయం అని ఆయన తెలిపారు. గతంలో చంద్రయాన్ – 3 ప్రయోగంలో %ూఎవీ%3 రాకెట్ విజయవంతంగా చంద్రుడి సౌత్ పోల్ పై ల్యాండర్, రోవర్ ని దింపిందని గుర్తు చేశారు. ఈ ప్రయోగాన్ని సక్సెస్ చేసిన ఇస్రో ఫ్యామిలీ మొత్తానికి అభినందనలు అంటూ, అందరూ ఐకమత్యంగా, లక్ష్యంతో పనిచేశారని వెల్లడించారు. బాహుబలి రాకెట్ ద్వారా మరెన్నో శాటిలైట్లని నింగికి పంపే వీలుందని, మొదటిసారి క్రియోజనిక్ ఇంజన్ లో రీఇగ్నైట్ విజయవంతంగా జరిగిందని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు. ఇక సీఎంఎస్-03 ఉపగ్రహం విషయానికి వస్తే.. దీని ద్వారా సమాచార వ్యవస్థ మెరుగు పడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకోవచ్చు. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. కడలిలో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. భారత తీరం నుంచి 2000 కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగర జలాల్లో సేవలు అందించగలదు. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

## పెట్రోల్ బంక్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**-రోడ్డు ప్రమాదం లో ఒకరు మృత్ని**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్02, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి లో గల హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద ఆదివారం మద్యాహ్నం 3:30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో దుమాల గ్రామానికి చెందిన జాలపెల్లి అంజయ్య (38) అనే వేక్తి అక్కడికక్కడే మరణించారు, దుమాల గ్రామానికి చెందిన జాలపెల్లి అంజయ్య (38) అనే పెయింటర్ సమీపంలో హెచ్ పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోయించుకోడానికి వెళుతుండగా కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారి పై నిజామాబాద్ జిల్లా కు చెందిన టిఎస్ ఆర్ టిసి ఎలక్ట్రీకల్ బస్ బైక్ ను డీ కొట్టడం తో బైక్ పై వెళ్తున్న అంజయ్య అక్కడికక్కడే మరణించాడు, ఘటన స్థలానికి ఎస్ ఐ రాహుల్ రెడ్డి చేరుకొని కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని సిరిసిల్ల ఏరియాసుపత్రికి తరలించారు,



# మంజీర నది నుండి జోరుగా ఇసుక అక్రమ రవాణా..అటు వైపు చూడని రెవెన్యూ పోలీస్ అధికారులు

-ప్రత్యేక తనిఖీ రెవెన్యూ పోలీస్ బృందాలను ఏర్పాటు చేయాలని స్థానికులు జిల్లా ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 2.

బోధన్ నియోజకవర్గ సాలూర మండలం మంధర్నా గ్రామంలో మంజీర నది నుండి రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో ఇసుక మాఫియా రెచ్చిపోయింది. పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇసుక అక్రమ రవాణా వాహనాల వేగానికి ద్విచక్ర వాహన దారులు భయాందోళనకు గురవుతున్నారు. రహదారుల పై వడ్లు ఉండడంతో వాటి పై నుండి ఇసుక ట్రాక్టర్లు



నడుపుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియా దారులకు సంబంధిత రెవెన్యూ,పోలీస్ ల సహకారం మెండుగా ఉందని తెలుస్తోంది. పోలీసు పెట్రోలింగ్ వాహనాల ముందు నుండి ఇసుక ట్రాక్టర్లు వెళుతుంటే కూడా పోలీసులు ఏమి తెలియనట్లు వ్యవహ రిస్తున్నారని రైతులు



వాపోతున్నారు. కొందరు మామూళ్లు తీసుకొని ఇసుక అక్రమ రవాణాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టు తెలుస్తుంది. జిల్లా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రత్యేక తనిఖీ బృందాలను ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని స్థానిక ప్రజలు,రైతులు కోరుతున్నారు.

# కళాకారుడికి రంగస్థల సేవా సామ్రాట్ అవార్డు

- గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేత కళాపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యను వరించిన అవార్డ్
- నాడు తెలంగాణ కీర్తి పురస్కార్
- నేడు రంగస్థల సేవా సామ్రాట్ అవార్డ్

మఠంపల్లి, నవంబర్ 3(తెలంగాణ పత్రిక)

ప్రముఖ నటుడు ,కళాకారుడు , ఎన్టీఆర్ గెటప్ కి అచ్చుగుద్దేల అభినయించగల మరో ఎన్టీఆర్ గా గుర్తింపు పొందిన గుంటి పిచ్చయ్య ను సినీ నటులు గౌతమ్ రాజు, టీవీ ఫిలిం యాక్టర్ శ్రీనివాస్ గుప్తా, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్ నందు విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు కళావేదికలు విశ్వ జనని ఫౌండేషన్ వార్షికోత్సవంలో భాగంగా అంగరంగ వైభవంగా నృత్య ప్రదర్శనలు సంగీత విభావరి తో అలరించిన కార్యక్రమంలో ,మిమిక్రీ సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగాసూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కేంద్రానికి చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్



గుంటి పిచ్చయ్య ఎన్టీఆర్ వాక్చాతుర్యాన్ని తన స్వరంలో వినిపించి సభా వేదికను ఉర్రూతలూగించారు,చాణక్యుని ఏకపాత్రాభినయంలో జన రంజకం చేశారు, శ్రీకృష్ణదేవరాయల గెటప్ లో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి అతిథుల చేత షహబాష్ అనిపించారు, అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుంటి పిచ్చయ్య మాటలతో వేషధారణతో సభా ప్రాంగణం దద్దరిల్లింది ,ఈ సందర్భంగా డాక్టర్ గుంటి పిచ్చయ్య ను కళా రంగ విశిష్ట సేవలను గుర్తించి అభినయ శిల్పి రంగస్థల సేవ సామ్రాట్ బిరుదులతో పాటుగా ప్రశంస పత్రం సీల్డ్ , గోల్డ్ మెడల్ తో ప్రముఖుల సినీ నటులు గౌతమరాజు, టీవీ ఫిల్మ్ కళాకారులు శ్రీనివాస గుప్తా, డాక్టర్ గుంటి పిచ్చయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం, తెలంగాణ ఆర్యవైశ్య చైర్మన్ కాలవ సుజాత, కొత్తయ్య భక్తుల మురళి, కనుమూరి రాజ్యలక్ష్మి, జె సంజన రెడ్డి ,సుజాత రెడ్డి, విజయ, రమణి, తదితరులు పాల్గొన్నారు. ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ గాయకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు, ప్రముఖ మిమిక్రీ కళాకారులు పాటల రచయిత లిరిసిస్ట్ లక్ష్మణ్ ,శరవణన్ , యాదగిరి , తదితరులు అభినందించారు.

# రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలి

-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి .
-ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలి .. పి ప్రావీణ్య , జిల్లా కలెక్టర్

సంగారెడ్డి నవంబర్ 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో రివిజన్ పురోగతిని సమీక్షించారు. సంగారెడ్డి జిల్లా నుండి కలెక్టర్ పి. ప్రావీణ్య ఎన్నికల సిబ్బందితో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాను ఆధారంగా తీసుకుని




2025 ఓటర్ల జాబితాను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేసి, ఓటర్లను నాలుగు కేటగిరీలుగా (A, B, C, D) విభజించినట్లు తెలిపారు. కేటగిరీ A లోని ఓటర్లను BLO యాప్ ద్వారా ధృవీకరిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 63 లక్షల ఓటర్ల నిర్ధారణ పూర్తయిందని, మిగిలిన 12 లక్షల ధృవీకరణను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.




జిల్లా కలెక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య అధికారులతో మాట్లాడుతూ ు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని ,బి ఎల్ ఓలు, బి ఎల్ ఓ సూపర్‌వైజర్లు సమన్వయంతో కేటగిరీ A ఓటర్లను యాప్ ద్వారా ధృవీకరణ ,కేటగిరీ C, D ఓటర్లను కేటగిరీ A కు అనుసంధానం చేసే పనిని త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఆర్డీఓలు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

# సొమ్ము ఒక్కడిది... సోకు ఒకడిది



-మంత్రి వర్యా ఇది మీకు న్యాయమా...
-ఎస్సి సబ్ ప్లాన్ నిధులు ఎస్సి వాడల్లో వినియోగం చేయాలి
-పంచాయతీ రాజ్ అధికారులకు చేవచచ్చిందా
-టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



దేవబిక్షం మాదిగ

మఠంపల్లి, నవంబర్ 3(తెలంగాణ పత్రిక)

ఎస్సి సబ్ ప్లాన్ నిధులు ఎస్సి వాడల్లో కాకుండా ఇతర కులాలఅభివృద్ధికి కేటాయిస్తూ యస్సిలను అభివృద్ధికి దూరం చేస్తున్నారని టి ఎం పి ఆర్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక దేవబిక్షం మాదిగ ఆరోపించారు. ఆదివారం ఆయన



మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం పెదవీడు గ్రామంలో ఎస్సి సబ్ ప్లాన్ నిధులు 50లక్షలు మంజూరు కాగా ముస్లిం బజారులో ఉన్న పెద్ద మజీద్ నుండి వల్లపూదాసు నారాయణ గౌడ్ ఇంటి వరకు సి సి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని ఇది ఎంత అన్యాయమో ప్రజలు, అధికారులు ఆలోచన చేయాలని పంచాయతీ రాజ్ ఏ ఇ అధికార పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నారాని ఆరోపించారు. ఈవిషయం పై గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. -వివరణ:ఈ విషయం పై పంచాయతీ రాజ్ ఏ ఇ ని వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పని చేస్తామన్నారు.

# 275వ వారం బాబాసాహేబ్ కు ఘన నివాళి

-జ్ఞాన మాల సమర్పించిన రాపోలు రవి ఏసూరి బలపోచయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ జైభీమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి వారం ప్రపంచ మేదావికి మణిహారం కార్యక్రమంలో భాగంగా 275వ ఆదివారం ఉప్పల్లోని నాలెడ్జి పార్క్ లో గల బోదిసత్వ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంనకు ఉప్పల్ జై భీమ్ అసోసియేషన్ కోశాధికారి రాపోలు రవి ఉపాధ్యక్షులు ఏసూరి బాల పోచయ్య జ్ఞాన పూలమాలను సమర్పించారు.



# బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలదారులుగా నియమితులు.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 2:





బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులైన పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వ సలదారుడుగా పదవి క్యాబినెట్ హెూదా కల్పిస్తూ నియమితు లైనందున. ఈ సందర్భంగా బోధన్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖవేతలు కొడాలి కిషోర్ కుమార్ , శ్రీనివాసరావు , కృష్ణమోహన్ , బసవంతరావు , నరసింహారెడ్డి , హరి , ఉషోదయ ప్రిన్సిపాల్ , సాయి ప్రసన్న ప్రిన్సిపాల్ , ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని పుష్పగుత్తితో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యేకు రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియట్ లో మినిస్టర్లతో సమానంగా ఛాంబర్ కేటాయించ డంతో పాటు ప్రభుత్వ అన్నీ శాఖా అధికారులకు ప్రజల సంక్షేమ అభివృద్ధి పథకాల అమలుపై సలహాలు, సూచనలు ఇచ్చేలా ప్రభుత్వం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి కల్పించింది.

# శ్రీమతి శ్రీ రోడ్డ శ్రీనివాస్ గార్ల దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

తెలంగాణ పత్రిక రాయికోడు మండల్: నవంబర్ 2 న్యూస్ :

రాయికోడు మండల్ వీరశైవ లింగాయత్ ఉపాధ్యక్షుడు రోడ్డ శ్రీనివాస్ గార్ల దంపతులకు లింగాయత్ సమాజ్ తరపున ఈ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# బోధన్ పురపాలక సంఘ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్ డి ఎం ఏ. డైరెక్టర్. సయ్యద్ మసూద్.



తెలంగాణ పత్రిక బోధన్. నవంబర్. 1

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించిన వరంగల్ మున్సిపల్ డైరెక్టర్ సయ్యద్ మసూద్. ఇందుమూలంగా బోధన్ పట్టణ ప్రజలకు మరియు పాత్రికేయులకు తెలియజేయునది ఏమనగా ఈరోజు అనగా శనివారం నాడు భోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో శ్రీ గౌరవ మున్సిపల్ ప్రాంతీయ డైరెక్టర్ ఆర్ డి ఎం ఏ. సయ్యద్ మసూద్. వరంగగల్.బోధన్ మున్సిపాలిటీని సందర్శించడం జరిగింది. వచ్చిన ఫిర్యాదుల మేరకు దరఖాస్తు దారుని దగ్గర వివరణ అడిగి తెలుసుకోవడం జరిగింది బోధన్ మున్సిపాలిటీకి సంబంధించిన రికార్డులను తీసుకు వెళ్ళడం జరిగింది. తదనంతరం రికార్డులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగింది ఆయన బిడ్డ బోధన్ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ మరియు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.ం

# జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం : కాజా నవీన్

కూకట్‌పల్లి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపిస్తామని కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన యువ నాయకులు కాజా నవీన్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, 114 డివిజన్ కాంగ్రెస్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కలిసిన



అనంతరం కాజా నవీన్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ లో యువ నాయకులు నవీన్ యాదవ్ విజయానికి పరిస్థితులన్నీ అనుకూలంగా ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు నవీన్ యాదవ్ విజయానికి దోహదపడతాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే యువకుడైన నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కాంగ్రెస్ సర్కార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధన్ పురపాలక కార్యాలయాన్ని రికార్డులను తనిఖీ చేసిన ప్రాంతీయ మున్సిపల్ డైరెక్టర్ ఆర్ డి ఎం ఏ.



తెలంగాణ దినపత్రిక : నవంబర్ 2.

బోధన్ పట్టణ పురిపాలక కార్యాలయానికి సంబంధించిన 2022 సంవత్సరంలో స్థానిక నివాసకుడు ఫిర్యాదుల నేపద్యంలో ప్రాంతీయ మున్సిపల్ డైరెక్టర్ వరంగల్.పరిపాలనా (ఆర్ డి ఎం ఏ). ఉన్నతాధికారి బోధన్ మునిసిపాలిటిని సందర్శించడం జరిగింది. కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల మీద దరఖాస్తు దారుని దగ్గర వివరణ తీసుకోవడం జరిగింది.మున్సిపల్ కార్యాల యానికి సంబంధిత యొక్క రికార్డులను తనిఖీ చేసి పలు రికార్డులను. ప్రాంతీయ మున్సిపల్ కార్యాలయానికి తీసుకెళ్లడం జరిగింది. తదనతరం ప్రాంతీయ డైరెక్టర్ (ఆర్ డి ఎం ఏ) రికార్డులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యాలయ రికార్డుల తనిఖీ నిర్వాహణలో పురిపాలక సిబ్బంది కమిషనర్ ఉన్నారు.

## ఎల్లు హేమంత్ రెడ్డి అడ్వకేట్ - అసోసియేట్స్ ఆఫీస్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

ఈ సందర్భుగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. న్యాయ వ్యవస్థలో ప్రజలకు న్యాయమైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు స్వామి, ఆకుల మహేందర్ చాంద్ పాషా, సూరాం శంకర్, జెట్ట కిషోర్, పవన్ నిర్వహకులు హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట్ మాన్ఫోర్ట్ హై స్కూల్ లో నిర్వహించిన కరాటే బెల్ట్ టెస్ట్ ( వైట్ బెల్ట్ నుంచి బ్లాక్ బెల్ట్ )

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2



సీనియర్ కరాటే మాస్టర్ రామ్మోహన్ రెడ్డి నిర్వహించిన బెల్ట్ టెస్టులో స్కిల్ స్టార్క్, మేధా, మాన్ ఫోర్ట్ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. 300 సైడ్ సీటప్స్, కాటస్. స్కిల్ స్టార్క్ స్కూల్ కి చెందిన అర్జున్ సాయి పర్పుల్ బెల్ట్ గెలిచాడు, ఆర్యన్ సాయి బ్లాక్ బెల్ట్ గెలిచాడు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆరోగ్యంగా దృఢంగా మరియు ఆడపిల్లల ఆత్మ రక్షణకూ ఎంతో ఉపయోగం కరాటే ప్రతి స్కూల్లో హెూమ్ ట్యూషన్ లో సీనియర్ మాస్టర్ తో ట్రైనింగ్ ఇప్పిచ్చినట్లయితే పిల్లలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. కరాటే మాస్టర్ విశ్వనాధ్ నాయుడు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ బ్రదర్ అభినందించారు.

## జనావాసాల మధ్య ఎస్టిపి ఏర్పాటు వద్దన్న బిజెపి నాయకుడు మార్నేని ఫణీంద్ర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ఉప్పల్ హిల్స్ కూర్మానగర్ లక్ష్మీ నర్సింహ కాలనీ వాసుల నిరసన లో పాల్గొన్నారు. ఫణీంద్ర మాట్లాడుతు జన నివాస ప్రాంతాలకు సమీపంలో ఈ ఎస్ టి పి ప్రాజెక్ట్ పెడితే ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని జన వాసాల మధ్యలో నుండి వేరే లొకేషన్ కు ఈ ప్రాజెక్టును మార్చు కోవాలని అంటు కాలనీ ల ప్రజలకు మద్దతు గా నిలిచారు ఎస్ టి పి సమస్య ను ఎంపీ ఈటల రాజేందర్ తో చర్చించడం జరిగింది బీజేపీ జెండా ప్రజలకు అండగా ఉంటుంది అని బరోసా ఇచ్చారు.

# బోరబండలో కార్నర్ మీటింగుకు విశేష స్పందన

**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం**
**-బోరబండ లో మీటింగ్ కు విశేష స్పందన**
**-ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ అజారుద్దీన్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మధుయాష్కి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ శివారు కాలనీ వాసుల ఆందోళన











**-ఎస్ టి పి (మురుగు నీరును శుద్ధి ప్లాంటు) ఏర్పాటు వద్దే వద్దు**
**-మద్దతు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ శివారు కాలనీలలో కొన్నిరోజులుగా ఉద్రిక్త వాతావ రణం నెలకొంది ఉప్పల్ల్ కురుమనగర్ లక్ష్మీనర్సింహ్మ కాలనీల సమీపంలో చేస్తున్న మురుగు శుద్ధి ప్లాంట్ (ఎస్టీపీ) నిర్మా ణమే దీనికి ప్రధాన కారణం స్థానికులు ఎస్టీ పీని తమ కాలనీల సమీపంలో ఏర్పాటు చేయొద్దని ఆందోళన చేస్తున్నారు ఇప్పటికే రకరకాల కాలు ష్యాలతో ఇబ్బంది పడుతున్నా మని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అక్కడికి వెళ్లి మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలవాసులు, ప్రజాప్రతిని ధులుగా మేం ఎవరం అభివృద్ధిని ఎస్టీపీ నిర్మాణాన్ని వ్యతిరే కించడం లేదు కాలనీలవాసుల ప్రయోజనం దృష్ట్యా మూసీ సమీపంలో నిర్మించాలని కోరుతున్నాం రకరకాల కాలుష్యంతో ఇప్పటికే కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దీనిని గుర్తించాలి అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, నవంబర్ 3(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు ఆదివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. కార్తీక మాస సందర్భంగా స్థానిక శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకములు విశేష అర్చనలు నిర్వహించబడినవి.



తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఈ కల్యాణంలో పాల్గొన్న దంపతులు భాను ప్రకాష్ దంపతులు, సూర్య ప్రకాష్ దంపతులు, నరేందర్ దంపతులు, సత్యనారాయణ దంపతులు పాల్గొన్నారు.దేవాలయం అన్నదానంలో 124 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

# శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయము వెలుగుగుట్ట

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ క్రికెట్ స్టేడియం దగ్గర వెలుగు గుట్ట దగ్గర గల ఆలయము సుమారు 200 సంవత్సరముల చరిత్ర ఉన్న ఈ దేవాలయము నందు శ్రీ మల్లికార్జున స్వామి వారు వెలసి ఉన్నారు శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం, నవగ్రహములు, ఆంజనేయ స్వామి ఆలయం ఉపాలయములుగా ఉన్నవి. ఇట్టి ఆలయము వెలుగుగుట్ట పైన ఉన్నందున ప్రతి రోజు ఆ సూర్యభగవంతుని కిరణాలు మూల విరాట్ ను స్పర్శిస్తాయని ఆలయ ప్రాంగణము చుట్టూ మర్రి జువ్వి మారేడు ఉసిరి రాగి వేప మామిడి జమ్మి



మొదలగు పురాతన వృక్షాలు ఉన్నందున ఎంతో ఆహ్లాద వాతావరణము నకు నిలయంగా ఆలయము ఉన్నది. ఇట్టి ప్రాచీన శైవ క్షేత్రం ఎంతో మహిమాన్వితము. స్వామి వారి దర్శనము చేసుకొని అభిషేకములు అర్చనలు చేసుకొన్నచో భక్తులు కోరుకున్న కోరికలు తీర్చే ఆ మల్లిఖార్జునుడు ఇట్టి క్షేత్రం నందు వెలసి ఉన్నారు. పరమ పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులు కార్తీక దీపారాధన, వన భోజనములు ఇలా ఎన్నో కార్యక్రమములు ఇట్టి క్షేత్రం నందు చేస్తారని ఆలయ కార్యనిర్వహణాధికారి పెద్ది శ్రీకాంత్ తెలిపారు.

# యువతే దేశ భవిష్యత్తు - తమలోని శక్తిని గుర్తించి ముందుకు సాగాలి





**-కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 2 :

"యువత తమలోని శక్తిని తెలుసుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు" అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన "3కె రన్" ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత డ్రగ్స్, మద్యం వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండి సమాజం, దేశ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉజ్వల భవిష్యత్తు కోసం ఆచరణాత్మక ప్రణాళికలతో ముందుకు సాగితే దేశం బంగారమై మారుతుందని తెలిపారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరమని అన్నారు. అనంతరం 3కె రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువకులకు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ మల్లేశం, సాయి సిద్ధార్థ హాస్పిటల్ ఎండీ కిరణ్ గ్రంధి, ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ రావు, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సభ్యులు శ్రీకాంత్, మధుబాబు, తిమ్మయ్య, నవీన్, విజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సందీప్, అల్లావుద్దీన్, సంతోష్ బాబు, ఆనంద్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రతి గ్రామంలో వైన్‌షాప్ - మద్యం వ్యసనం ఉధృతం (యువత చిన్నతనం నుండి మద్యానికి బానిసలు అవుతున్నారు)

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 2.

దేశంలో మద్యం వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది.విజయాన్ని జరుపుకోవడం,బాధను మరచిపోవడం పేరుతో యువతలో మద్యం అలవాటు వేగంగా విస్తరిస్తోంది.ఈ ధోరణి కారణంగా కుటుంబాలు,సమాజం,ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రభావానికి గురవుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తాజా జాతీయ నివేదికల ప్రకారం,ప్రస్తుతం భారతదేశంలో సుమారు 16 కోట్ల మంది మద్యం సేవిస్తున్నారు.వీరిలో 6 కోట్ల మంది ఇప్పటికే వ్యసనానికి బానిసలయ్యారు. పురుషులతో పాటు మహిళల్లో కూడా మద్యం వినియోగం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ఈ వ్యసనంలో 18 నుండి 49 ఏళ్ల మధ్య వయస్సు గల యువత ఎక్కువగా ఉన్నారు. ఈ వయస్సు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దశ కావడంతో,ఈ అలవాటు భవిష్యత్తులో తీవ్రమైన సామాజిక సమస్యలకు



దారితీస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది. తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఆందోళనకరం నివేదిక ప్రకారం దేశంలో అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాల టాప్ 10లో తెలుగు రాష్ట్రాలు రెండూ అగ్రస్థానాల్లో నిలిచాయి.టాప్-10 మద్యం వినియోగ రాష్ట్రాలు కర్ణాటక - 1వ స్థానం తమిళనాడు - 2వ స్థానంతెలంగాణ - 3వ స్థానం ఆంధ్రప్రదేశ్ -4వ స్థానంమహారాష్ట్ర - 5వ స్థానం ఉత్తరప్రదేశ్ - 6వ స్థానం కేరళ - 7వ స్థానం వెస్ట్ బెంగాల్ - 8వ స్థానం రాజస్థాన్ - 9వ స్థానం ఢిల్లీ - 10వ స్థానం కర్ణాటక మొదటి స్థానంలో ఉండగా,తెలంగాణ మూడో ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానాల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల వరకు వైన్ షాపులు విస్తరించడంతో మద్యం వినియోగం సాధారణ జీవనంలో భాగమైపోయిందని సామాజిక సంస్థలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. నిపుణుల హెచ్చరిక...మద్యం సేవనం సామాజిక ఉత్సవాలుగా మారుతున్నా,దీని వెనుక దాగి ఉన్న ఆరోగ్య సమస్యలు,కుటుంబ విభేదాలు,ఆర్థిక నష్టాలు గుర్తించకపోతే భవిష్యత్తు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది,అని నిపుణులు హెచ్చరి స్తున్నారు. తెలంగాణలో ప్రతి 2గ్రామ పంచాయతీకి ఒక వైన్ షాప్ ఉండటం, మద్యం వ్యసనం ఎంతగా విస్తరించిందో స్పష్టంగా తెలుస్తుంది

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు



భిక్నూర్, నవంబర్ 2, ( తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ విభాగం అధ్యక్షులు కుంట లింగారెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు , జిల్లా తరపున పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఉప్పల్ నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ నూతన కార్యవర్గం ఎన్నిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

ఉప్పల్ పారిశ్రామిక ప్రగతికి తన వంతు కృషి చేస్తానని ఉప్పల్ నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ చైర్మన్ శివకుమార్ పేర్కొన్నారు ఉప్పల్ ఐలా కార్యాలయంలో శనివారం కొత్త కమిటీ నేతలు ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అభివృద్ధికి పాటుపడుతూ పారిశ్రామిక రంగం పురోగతికి పనిచేస్తామని అన్నారు కార్యవర్గం సహకారంతో పారిశ్రామికవేత్తల సమన్వయంతో పని చేస్తామని చెప్పారు ఉప్పల్ పారిశ్రామిక అభ్యున్నతికి తమ కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తుందని



కార్యదర్శి సి సత్యనారాయణ తెలిపారు అధికారులు పారిశ్రామికవేత్తల సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ అనురాధ ఎన్నికల అధికారి స్రవంతి కమిషనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు ఉప్పల్ నోటిఫైడ్ మున్సిపల్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీస్ సొసైటీ ఆఫ్ ఐపి ఉప్పల్ కార్యవర్గం ఎన్నిక అయింది ఈ మేరకు శనివారం కార్యవర్గం కమిటీని ప్రకటించారు సొసైటీ చైర్మన్ టి శివకుమార్ వైస్ చైర్మన్ ఎల్ వెంకటరెడ్డి సెక్రటరీగా సి సత్యనారాయణ కోశాధికారిగా మనోజ్ కుమార్ అగర్వాల్ జాయింట్ సెక్రటరీగా కే గోపాల్ రావు ఎన్నికయ్యారు కార్యవర్గ సభ్యులుగా జి సురేష్ బాబు హరిప్రసాద్ రాజేష్ కుమార్ హితేష్ జితేన్ కుమార్ నయాముద్దీన్ రాంప్రసాద్ డివిఎస్ శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు కొత్త కమిటీ నేతలను పలువురు సత్కరించారు.

## హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 2 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని నర్ర బస్తిలో గల హనుమాన్ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్థానికులతో కలిసి హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. హనుమాన్ దేవాలయం ఆధీనంలో గల భూమిలో భవనాన్ని నిర్మించి, ఆదాయం సమకూర్చేలా కృషి చేస్తామని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. మున్నూరు కాపు సంఘం స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సంగం సీనియర్ నాయకులు నాయికోటి రాజు, కాసాల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## తేమ పేరిట కోత విధిస్తే సహించేది లేదు

-ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్: 02నవంబర్(తెలంగాణ పత్రిక)

రైస్ మిల్లర్లు తేమ పేరిట వరి ధాన్యం లో కోత విధిస్తే సహించేది లేదని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. ఆదివారం ముధోల్ మండలం లోని బ్రహ్మన్ గావ్ గ్రామం లో పీఎసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు చెప్పా రు. ధాన్యం విక్రయించడానికి రైతులను మోసం చేయవద్దని



రైతులకు నష్టం జరిగితే రైస్ మిల్లు ను సీజ్ చేస్తామని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద రైతు లకు ఇలాంటి ఇబ్బందులు వచ్చిన సబ్ కలెక్టర్, తహసీల్దార్ ఫిర్యాదు చేయాలన్నారు. లేని పక్షంలో స మస్య తన దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామ న్నారు. ఈకార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పటేల్, పిఎసిఎస్ చైర్మన్ తీగల వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ సాయిరాం, డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,ఎంపీ డీవో లవ కూమార్, వ్యవసాయ అధికారి రచన, బీజేపీ మండల అధ్యక్షు డు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేష్ , లక్ష్మి నారాయణ,మాజీ సర్పంచ్ రాంరెడ్డి, నాయకు లు తాటివార్ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాగ్నిబాట్ స్మార్ట్ స్టెప్ - 5K రన్‌లో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు



పటాన్‌చెరు నియోజకవర్గ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

సమాజంలో పెరుగుతున్న బెట్టింగ్, లోన్ యాప్స్, జంక్ ఫుడ్, మొబైల్ వ్యసనం, మరియు రూట్ లెర్నింగ్ వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాంగ్ని బాట్ స్మార్ట్ స్టెప్ 5కె రన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ప్రముఖ అతిథులుగా హాజరైన మాజీ డీజీపీ శ్రీ C. అంజనేయ రెడ్డి (IPS Retd. ), పద్మభూషణ్ అవార్డు గ్రహీత, శాంత బయోటెక్ చైర్మన్ డా. K. I. వరప్రసాద్ రెడ్డి ఈ రన్‌కు ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు ప్రాంతం నుంచి అనేకమంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి, అవగాహనతో కూడిన సమాజ నిర్మాణం అవసరమని సందేశాన్ని అందించిన ఈ 5K రన్‌లో భాగమవడం గర్వంగా ఉందని మాదిరి పృథ్వీరాజ్ తెలిపారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పట్టణ సిఐ వినాయక రెడ్డి, కళాశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ లింగాయత్ సమాజం కార్తీక మాసం వనభోజనాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 2 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్ట పైన వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. సమాజ సేవలో కుల సంఘాల పాత్ర మరింత బలపడాలని కోరారు. నియోజకవర్గంలో వీరశైవుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. 30 లక్షల రూపాయల



సొంత నిధులతో బీరంగూడ కమాన్ వద్ద మహాత్మ బసవేశ్వరుడి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలోనూ సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు. హాజరైన అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు నర్సింలు, నియోజకవర్గ అధ్యక్షులు జగదీశ్, రుశ్వంత్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, లింగాయత్ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓపెన్, ఇంటర్ (టాస్) తరగతులు ప్రారంభం

వాంకిడి, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఓపెన్ మరియు ఇంటర్ (టాస్) తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా (టాస్) ఉపాధ్యాయులు దుర్గం దీక్షిత్ కుమార్, వడ్లూరి విలాస్ ఆధ్వర్యంలో అభ్యాసకులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా అభ్యాసకులు తరగతులకు హాజరు కావాలని, తమ అసైన్మెంట్లు, రికార్డులు సమయానికి సమర్పించాలని ఉపాధ్యాయులు సూచించారు.



తరగతుల ద్వారా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యా ప్రాధాన్యతను



గుర్తించి ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## యంగళ పుల్లమ్మ దశదినకర్మలో బీఆర్ఎస్ నాయకుల నివాళి

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 02:

ఏన్కూర్ గ్రామానికి చెందిన యంగళ నరేష్ వారి నాయనమ్మ యంగళ పుల్లమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం ఆమె దశదినకర్మ కార్యక్రమం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు



ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ దిశా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, మాజీ ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, పూర్ణగంటి నాగరాజు, ఎస్కే కాసిం, డాన్ శ్రీను మేడా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీప కాంతులతో కార్తీక దీపోత్సవం

నవంబర్ 2 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామములో ఏర్పాటుచేసిన సామాజిక సమరసత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక దీపోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రముఖ ప్రణవానంద భారతి హాజరయ్యారు ప్రముఖ సంగీత విద్వాంసులు రఘురాం బృందంచే కళాకారులు కచేరి శాస్త్రీయ సంగీతం నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి సామాజిక వేదిక కన్వీనర్ శ్రీ అప్పల ప్రసాద్, జిల్లా కన్వీనర్ జైపాల్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు




కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుత్తా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమం మండలంలోని అనేకమంది మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక దీపోత్సవం కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గుత్తా వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గొర్రె కృష్ణవేణి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గుత్తా రవి, కోటేరు మోహన్ రెడ్డి, దొండపాటి శ్రీనివాసరావు, గాడిచర్ల సత్యనారాయణ, బోయినపల్లి కోటిరెడ్డి, భూక్యా బన్సీలాల్, ఎర్ర రమేష్, గుండ్ల ముత్తయ్య తదితరులు కార్తీక దీపోత్సవంలో పాల్గొన్నారు.

## వైభవంగా మంగళ కైసిక ద్వాదశి మహెూత్సవం వేడుక



ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 02:

ఏన్కూర్ మండల కేంద్రం లోని దాసరి కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళ కైసిక ద్వాదశి మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా యజ్ఞములు వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు యజ్ఞంలో పాల్గొన్న దంపతులు మల్లు బిక్షం దంపతులు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, దాసుల కమిటీ సభ్యులు పూదూరి శేషయ్య, మల్లు బిక్షం, ధర్మపురి నరేష్, అభిమల్ల నాగేశ్వరరావు, నరసింహారావు, మల్లు పెద్ద నరసింహారావు, చిన్న నరసింహారావు, మహేష్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తల్లాడ, తెలంగాణ పత్రిక నవంబర్ 2



తనతోపాటు చదువుకున్న బాల్యమిత్రుడు మృతి చెందడంతో చలించిపోయారు పూర్వ విద్యార్థులు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలను కున్నారు. తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ధూపాటి అంకంరాజు కుటుంబానికి ఆదివారం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేయూత నందించారు. అంకం రాజు కుమార్తె ధూపాటి హిమజ పేరుతో తల్లాడ ఎస్బిఐ బ్యాంకులో రూ.30,000 ఐదు సంవత్సరాలు పాటు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దగ్గుల కరుణాకర్ రెడ్డి, గుడిపల్లి నారాయణ, నంబూరు శ్రీనివాసరావు, బండారు జనార్దన్ రావు, కోపెల్లి అప్పారావు, నల్గొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు ను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి, కార్తిక్ రెడ్డి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## "వీర భద్రశ్వరాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం!

సదాశివనగర్, నవంబర్2(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వరాలయంలో నవంబర్ 5 బుధవారం నుండి సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు శివస్వామి తెలిపారు.ఉదయం 10:30 నుండి వ్రతాలను సిద్ధం చేసుకోవాలని శివస్వామి తెలిపారు.పూజ అనంతరం భక్తులకు శివసదన్ లో అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు.వ్రతంలో పాల్గొనే భక్తులు ఒకరోజు ముందే తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

# ఉప్పల్ బాగయత్తులో ఘనంగా లక్షద్వీపోత్సవం

**-ఆదివారం రెండవ రోజు బాచుపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి అనుగ్రహభాషన**

**-శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజన్ స్వామి పూజ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

కార్తీక మాసం సందర్భంగా ఉప్పల్ భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్షద్వీప ఉత్సవం కార్యక్రమము శనివారం ఘనంగా ప్రారంభమైంది శనివారం నుండి ఈనెల 5వ తేదీ బుధవారం వరకు ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ బాగయత్ వెల్ఫేర్



అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి తెలిపారు వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న లక్షదీపోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆదివారం రెండవ రోజు సాయంత్రం రుద్రాభిషేకము లలిత సహస్రనామ



పారాయణ దీపార్చన బాచేపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిచే అనుగ్రహ భాషను శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామియే నవంబర్ మూడవ తేదీన అనుగ్రహ భాషను ఉంటుందని నిర్వాహకులు తెలిపారు వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ఇంద్రనగర్ మెట్ల గల్లీకి మోక్షం

**-సీసీ రోడ్డుకు 30 లక్షలు సాంక్షన్ చేయించిన ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రామంతపూర్ ఇంద్రానగర్ మెట్ల గల్లికి మోక్షం ఎన్నో ఏళ్ల నుంచి రోడ్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున సమస్య గురించి పరమేశ్వర్ రెడ్డి కి తెలియజేసిన ఇంద్ర నగర్ కాలనీవాసులు వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి 30 లక్ష రూపాయలు సి సి రోడ్డు సాంక్షన్ చేయించినందుకు ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు



తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఇంద్రనగర్ కాలనీవాసులు కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫిక్ రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆదినారాయణ గౌడ్ వెంకటేష్ సత్యనారాయణ రాపోలు రాములు గొంగిడి శ్రీకాంత్ పూస బాలరాజ్ పూస మల్లికార్జున్ షరీఫ్ బాయ్ గాయత్రి గౌడ్ అంబికా శోభ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ రాజిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త భాస్కర్ గరిక సుధాకర్ అశోక్ సూర్య ఐకాన్ స్వామి సాయి బాలు ముత్యాల బాబు శగా శ్రీధర్ విజయ్ అరుణ్ సాయి విశాల్ స్టార్ అశోక్ మైనార్టీ స్టేట్ నాయకులు మహమ్మద్ నయీమ్ అబ్దుల్ మతిన్ తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ లో తమ ప్రత్యేక షోరూమ్‌ను ప్రారంభించిన కిస్నా

కరీంనగర్ టౌన్,నవంబర్2(తెలంగాణ పత్రిక)

తెలంగాణలో తమ 5వ ప్రత్యేక షోరూమ్‌ను కరీంనగర్ వద్ద నున్న గౌరీశెట్టి కాంప్లెక్స్‌లో ఘనంగా ప్రారంభించినట్లు కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ వెల్లడించింది. ఈ ప్రారంభోత్సవానికి హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా హాజరయ్యారు. ఈ ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకోవడానికి, వజ్రాల ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 75శాతం వరకు తగ్గింపు మరియు బంగారు ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 25శాతం వరకు తగ్గింపును కిస్నా అందిస్తోంది, అలాగే ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై అదనంగా 5శాతం తక్షణ తగ్గింపును అందిస్తోంది. కిస్నా ప్రత్యేక షాప్,విన్ ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది, ఇక్కడ వినియోగదారులు వజ్రాలు , బంగారు ఆభరణాల కొనుగోలుపై 1000కు పైగా స్కూటర్లు , 200 కు పైగా కార్లను గెలుచుకునే అవకాశం ఉంది.హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు,మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ తెలంగాణ మాకు బలమైన , అభివృద్ధి చెందుతున్న మార్కెట్ రాష్ట్రంలో మా 5వ ప్రత్యేక షోరూమ్‌తో, కిస్నా తమ లక్ష్య



కేంద్రీకృత రిటైల్ విస్తరణ వ్యూహాన్ని కొనసాగిస్తోంది, భారతదేశ వ్యాప్తంగా ప్రతి కీలక ప్రాంతంలో తమ కార్యకలపాల ఉనికిని నిర్ధారిస్తుంది. భారతదేశంలోని ప్రతి మహిళకు వజ్రాభరణాలను అందుబాటులోకి తీసుకురావడానికి కోరదగినదిగా చేయడానికి మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, ఇది మా లక్ష్యమైన హర్ ఘర్ కిస్నా కి మమ్మల్ని మరింత దగ్గర చేస్తుంది అని అన్నారు. కిస్నా డైమండ్, గోల్డ్ జ్యువెలరీ సీఈఓ శ్రీ పరాగ్ షా మాట్లాడుతూ కిస్నా యొక్క పరిధిని కరీంనగర్‌కు విస్తరించడానికి మేము సంతోషిస్తున్నాము. ప్రత్యేక సందర్భాలలో మాత్రమే కాదు, ప్రతి రోజు, ప్రతి మహిళ ప్రయాణంలో వజ్రాల ఆభరణాలను ఒక భాగంగా చేయడమే మా



లక్ష్యం అని అన్నారు. కిస్నా యొక్క ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్ భాగస్వాములు సాయి వరుణ్ గౌరిశెట్టి, సాయి కృష్ణ నార్లా మాట్లాడుతూ కిస్నా యొక్క విశ్వసనీయ పనితనం మరియు సొగసైన కలెక్షన్ లను కరీంనగర్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. కిస్నా వంటి బ్రాండ్‌తో భాగస్వామ్యం చేసుకోవడం వల్ల నగరంలోని మా కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వ చించగలము అని అన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వడంలో కిస్నా నిబద్ధతకు అనుగుణంగా, బ్రాండ్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. నిరుపేదలకు ఆహార పంపిణీ మొక్కలు నాటే కార్యక్రమంను కూడా నిర్వహించింది.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ ప్రచారంలో కోసూరి శ్రీనివాసరావు

నవంబర్ 2 కొన్నిజర్ల (తెలంగాణ పత్రిక)



కొనిజర్ల మండలం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోసూరు శ్రీనివాసరావు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ప్రచార కార్యక్రమంలో 157 డివిజన్ రెహమత్ నగర్ లో ఇంటింటి ప్రచారం డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధి పదం లో నడిపించేందుకు ఓటర్లను అభ్యర్థిస్తూ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోసూరి శ్రీనివాసరావు ప్రచారంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు రాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పరికపల్లి శ్రీనివాస్

నవంబర్ 2 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)



కొనిజర్ల మండలం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల గ్రామ మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో 161 వ డివిజన్ ఇంచార్జ్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు మద్దతుగా ప్రతి కాలనీ లో డోర్ టు డోర్ ప్రచారం చేస్తున్న ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ లోకల్ క్యాడర్ తో మమేకమై పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారంలో పాల్గొన్న పరికిపల్లి శ్రీనివాస్

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 2 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ సాయి భగవాన్ కాలనీలో శ్రీధర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సాయి భజన మండలి ఎండి నాగేశ్వరరావు గురుస్వామి బృందం ఆధ్వర్యంలో భజన గీతాల సప్తహంతో భక్తి భరిత వాతావరణం నెలకొంది. అనంతరం స్వాములు స్వామివారి ప్రసాదం స్వీకరించి ఆశీర్వాదాలు పొందారు. ఈ మహెూత్సవంలో కన్య స్వాములు, కత్తి స్వాములు, గురు స్వాములు, మహిళా భక్తులు, మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి సంద్రంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# బీసీల ఐక్యతకు కృషి చేయాలి

**-ముధోల్ లో బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక**

ముధోల్:02నవంబర్(తెలంగాణ పత్రిక)

బీసీల ఐక్యతకు మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు కృషి చేయాలని బీసీ జేఏసీ నాయకులు రోళ్ళ రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్ లో పశు పతినాథ్ శివాలయ ఆవరణలో ముధోల్ గ్రామ బీసీ జేఏసీ కమిటీ అధ్యక్షులు బోయిడి అనిల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా



జిందంవార్ వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా బ త్తినోళ్ల శంకర్, ప్రధాన కార్యదర్శిగా గుంజలల్లో నారాయణ, కోశాధికారిగా దశరథ్, సహ కార్యదర్శులుగా మేత్రి మారుతి, బొడ్డుల్ల సాయినాథ్, సహా కార్యదర్శులు వరగంటి విట్టల్, ఈడేపోల్ల లస్మన్న, పల్లె నాగేష్,తాటివార్ రమేష్,జీవన్,మోహన్, దేవోజి భూమేష్, సుదర్శన్,కపటి పోతన్న, సాయినాథ్, లవన్,రాజు తో పాటు సాయినాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. బీసీల హక్కులు పోరాటాల కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

## వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే డిమాండ్

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 2 తెలంగాణ పత్రిక

వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలనే జీవో నెం.34 ను తక్షణమే అమలు చేయాలని ఎన్పీఆర్డీ మహిళా విభాగం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. మేరీ, డివిజన్ అధ్యక్షురాలు జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం పటాన్‌చెరులో వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం 2022 డిసెంబర్ 2న జారీ చేసిన జీవో 34 ప్రకారం, మహిళా-శిశు సంక్షేమ శాఖ మరియు వికలాంగుల సంక్షేమ శాఖల మధ్య ఉద్యోగులను సర్దుబాటు చేసి, వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని నిర్ణయించినప్పటికీ, మూడు సంవత్సరాలు గడిచినా



అమలు కాలేదని విమర్శించారు. వికలాంగుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో అసిస్టెంట్ డైరెక్టర్‌ను తిరిగి నియమించాలని జీవోలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదన్నారు. గతంలో తెరాస ప్రభుత్వం పోరాటాల ఫలితంగా జీవో విడుదల చేసినా, ప్రస్తుత ప్రభుత్వం దానిని అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వేలాది కొత్త ఉద్యోగాలను నియమించినప్పటికీ, వికలాంగుల సంక్షేమ శాఖలో అవసరమైన సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా-శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేయాలని, జీవో నెం.34ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ ముందు జరగనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జూబ్లీహిల్స్ ప్రచారం లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**-నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారం**

**-ప్రచారం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం ఆదివారము విస్తృత స్థాయిలో ప్రచారం జరిగింది. ఈ ప్రచార0లో ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రెష్ యాదవ్, మేడ్చల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్,బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, వివిధ మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జైపాల్



రెడ్డి,సాయిపేట శ్రీనివాస్, వెంకటేశం, ముప్పు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయం కోసం స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ – ప్రజల సమస్యలకు పరిష్కారం చూపగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.



నవీన్ యాదవ్ విజయాన్ని సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం తమ లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల్లో విశేష స్పందన లభిస్తున్నదని బై ఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని వారు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, పాండురంగారెడ్డి, సోమయ్య, సతీష్, మహేష్ మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీపీసీసీలో జాయింట్ కన్వీనర్ గా కత్తెరపాక రాజేష్‌కు ఘన సన్మానం

తెలంగాణ పత్రిక మంచిర్యాల ఆర్సి జితేందర్ నవంబర్ 2:

కీలక బాధ్యతలు, విజయాల దిశగా కత్తెరపాక రాజేష్ మంచిర్యాల/లక్షెట్టిపేట: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కన్వీనర్‌గా నియమితులైన కత్తెరపాక రాజేష్‌ను లక్షెట్టిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. జి.సి.సి. స్టేట్ చైర్మన్ కోట్నాక తిరుపతి అభినందన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి.సి.సి. స్టేట్ చైర్మన్ కోట్నాక తిరుపతి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కత్తెరపాక రాజేష్‌కు కీలకమైన బాధ్యతను అప్పగించిందని గుర్తు చేశారు. నిబద్ధతతో కృషి: "కాంగ్రెస్ పార్టీ మనకిచ్చిన బాధ్యతలను నమ్మకంగా, నిబద్ధతతో నిర్వహించి మరెన్నో



విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆయన పేర్కొన్నారు. డిపార్ట్‌మెంట్ బలోపేతం: రాజేష్ తన అనుభవం, కార్యదక్షతతో ఎస్సీ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి మరియు కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కత్తెరపాక రాజేష్ హామీ సన్మానం అనంతరం కత్తెరపాక రాజేష్ మాట్లాడుతూ... పార్టీ నమ్మకం: పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని హామీ ఇచ్చారు. అంకితభావంతో విధులు: టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జాయింట్ కన్వీనర్‌గా తన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని తెలిపారు సమస్యల పరిష్కారం: ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని ప్రకటించారు. లక్షెట్టిపేట కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, రాజేష్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి మాటలు అనుచితం

**-భారత్ ఆర్మీకి సీఎం క్షమాపణ చెప్పాలి**

**-జాతీయ రహదారిపై బిజెపి శ్రేణుల రాస్తారోకో, బైఠాయింపు**

**-బిజెపి మండల అధ్యక్షులు ఉప్పగల శ్రీకాంత్ రెడ్డి**

ఆత్మకూర్: నవంబరు 02, (తెలంగాణ పత్రిక):

పాకిస్థాన్ దేశాన్ని పొగుడుతూ ఆపరేషన్ సిందూర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దేశ ప్రజలకు,దేశ సైనికులకు క్షమాపణలు చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆత్మకూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో బైఠాయింపు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తానోడు ముడ్డి మీద తంతే అని మాట్లాడి మన భారత సైన్యాన్ని అవమానించి పాకిస్తాన్ని



పొగుడుతూ మన భారత ఆర్మీ ని అవమానించినందుకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి మీరు కనీసం ఒక్క రోజైనా బార్డర్లో ఉండి చూడండి వారు మన కోసం కుటుంబాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశసేవలో నిమగ్నమై దేశాన్ని కాపాడుతుంటే ఈరోజు మీరు ఇంత స్వేచ్ఛగా పాకిస్తానీ పొగుడుతూ మాట్లాడుతున్నారంటే అది కూడా భారత్ రక్షణ దళ బిక్షే, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం పాకిస్తాన్ ను పొగుడుతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడకండి భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే కన్నతల్లిని అవమానించినట్టే ఎలక్షన్లో గెలుపు ఓటములు సహజం అంతమాత్రాన భారతదేశాన్ని భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు తక్షణమే దేశ ప్రజలకు దేశ రక్షణ దళాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ కిసాన్ మోర్చా ని,,వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి జిల్లా నాయకులు బయ్య రాజు బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి ఊగ సాయి కృష్ణ మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య భూత్ అధ్యక్షులు నకినబోయిన రమేష్ కుక్కల కుమారస్వామి బయ్య శ్రీనివాస్ బండి శ్రావణ్ కుమార్ చెంచు రవి బత్తిని రాజశేఖర్ వేముల సాయిరెడ్డి భయ్యా కుమార్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శివలింగం ప్రాణమట్టానికి రెండు తులాల వెండి విరాళం



కామారెడ్డి,నవంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోనిశ్రీ మార్కండేయ మందిరంలో కొలువైన పరమేశ్వరుని శివలింగం ప్రాణమట్టానికి శ్రీమతి, శ్రీ బొమ్మెర స్రవంతి - బాలరాజు 2 తులాల 2 గ్రాముల వెండిని సమర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరార్

## కామారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కామారెడ్డి ,నవంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల పాలనలో ఒక్క మంచి పని చేయకపోవడంతో ఓటు అడిగే ముఖం లేక రాష్ట్ర ముఖ్య మంత్రి సైనికులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఆపరేషన్ సింధూర్ నీ అవమానిస్తూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సమంజసం కాదు అని, జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి గారు బీజేపీ పై, కేంద్ర మంత్రులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లోకి సరిహద్దు వివాదాలను, సైనికులను తీసుకు రావద్దు అని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇచ్చిన హామీ నీ ఒక్కటి నెరవేర్చలేదని అలాంటి కాంగ్రెస్ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆపసోపాలు పడుతుందని అన్నారు.

## పత్తి,మొక్కజొన్న ,ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .

**-పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద .**



నర్సంపేట నవంబర్ 2 తెలంగాణ పత్రిక

నియోజకవర్గంలోని నెక్కొండ, నర్సంపేట మార్కెట్ యార్డుల్లో నేడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి పత్తి,మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు వారు కోరుకున్న రోజే స్లాట్ బుకింగ్ చేసుకొని పత్తి తీసుకువస్తే కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదే విధంగా ధ్యానం, మొక్కజొన్న రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను,వ్యాపారులను ఆదేశించారు. రైతులు కూడా తేమ శాతం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని తీసుకురావాలని కోరారు . కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి,డీఆర్డీఓ రాంరెడ్డి,ఆర్డీవో ఉమారాణి , డీసీఓ నీరజ ,డీఎం సివిల్ సప్లయర్ సంధ్యారాణి , డీసీఎస్ఓ కిష్టయ్య,మార్కెట్ చైర్మన్లు పాలాయి శ్రీనివాస్, హరీశ్ రెడ్డి,పీసీసీ మెంబర్లు రంజిత్ రెడ్డి,రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## పులి గాండ్రిపు శబ్దాన్ని రికార్డింగ్ చేసి పెట్టిన రైతులు

**– పులి అనుకోని జనాల పరుగో పరుగు**



**వాంకిడి నవంబర్ 2(తెలంగాణ పత్రిక):–**

వాంకిడి మండల కేంద్రంలోని కొందరు ఆదివారం తెల్లవారు జామున లంజన్ వీర గ్రామం వైపు నడకకు వెళ్తుండగా, పత్తి చేన్ల వద్ద పులి గాండ్రిపు శబ్దం వినిపించింది. ఆ శబ్దం విని వారు భయపడి పరుగులు తీశారు. కొద్దిసేపటికి చుట్టుపక్కల ఎటువంటి కదలికలు కనిపించక, ఆ శబ్దం ఎక్కడి నుంచి వస్తోందో పరిశీలించారు. తరువాత ఆ శబ్దం నిజమైన పులిదని కాకుండా రికార్డింగ్ అని తెలిసింది. రైతులు తమ పంటలను అడవి పందులు, జింకలు వంటి జంతువుల నుండి రక్షించడానికి పులి గాండ్రిపు శబ్ద రికార్డింగ్‌ను చేన్ల దగ్గర ఏర్పాటు చేశారు. ఈ పద్ధతితో పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చని వారు చెబుతున్నారు. అయితే, ఈ శబ్దం వల్ల చాలామంది గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలో ఈ విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



**మఠంపల్లి, నవంబర్ 3 (తెలంగాణ పత్రిక)**

అసంఘటిత రంగాలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని సూర్యాపేట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం. శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం మఠంపల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజల నిత్యవసర ధరలకు కారణం అవుతున్న పెట్రోల్ డీజిల్ పై ప్రభుత్వాలు వసూలు చేస్తున్న 70 శాతం టాక్స్‌ని రద్దుచేసి 50 రూపాయల లోపే పెట్రోల్ అందించాలని కోరారు. అన్నిటిపై జీఎస్టీ విధించిన ప్రధాని మోడీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పై మాత్రమే ఎందుకు జీఎస్టీ విధించలేదని ప్రశ్నించినారు. జీఎస్టీ విధిస్తే 18% వసూలు చేయాల్సి వస్తుందని కానీ నేడు యదేచ్ఛగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 70% వసూలు చేసి ప్రజల రక్త మాంసాలను పీల్చుతున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి కార్మికులకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తూ వచ్చిందని నేడు నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని విమర్శించారు. మరోవైపు కార్మికుల రోజువారి కనీస వేతనం 178 రూపాయలు ఉంటే సరిపోతుందని కేంద్ర ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ కమిటీ ప్రకటించిందని విమర్శించారు. ఈ సమావేశంలో భవన కార్మికుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కందుల నాగలక్ష్మి,జిపి మండల అధ్యక్షులు .సైదా నాయక్, భవన కార్మికుల మండల అధ్యక్షులు నాగుల్ మీరా, పూల సంఘం.మండల అధ్యక్షులు కే నాగరాజు,కందుకూరి వెంకటేశ్వర్లు, లక్ష్మణ్ నాయక్, సిఐటియు మండల కన్వీనర్ బి చంబయ్య నాయక్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర సేవకుల త్యాగాలు మర్చిపోలేము విశ్వహిందూ పరిషత్

**సంగారెడ్డి నవంబర్ 2 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి.....**



అయోధ్య రామ మందిరం కోసం కర సేవకుల త్యాగాలను మర్చిపోలేము అని విశ్వహిందూ పరిషత్ ధర్మం ప్రచార ప్రముఖ సుభాష్ చంద్ర ఉన్నారు. సంగారెడ్డిలో ఆదివారం కర సేవకుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం ఉత్సవ దివాస్ పేరుతో ఈ శిబిరం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పవన్, బజరంగ్ దళ్ సహ ప్రముఖ మనోజ్ వివిధ నాయకులు అందరూ పాల్గొన్నారు.

## ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడుగా అజిత్ పవార్ దాదా

**సత్తుపల్లి, నవంబర్ 02 (తెలంగాణ పత్రిక)**



మహారాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్సిపి పార్టీ జాతీయ అధ్యక్షులు మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ దాదా పవార్ ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా మద్దిశెట్టి సామేలుహర్షం వ్యక్తం చేస్తూ మనందరికీ గర్వకారణం. ఇది మహారాష్ట్ర క్రీడా ప్రపంచానికే కాకుండా మొత్తం దేశానికే స్ఫూర్తిదాయకమైన క్షణం. దాదా అనుభవం మరియు నాయకత్వం క్రీడా రంగానికి కొత్త దిశానిర్దేశం మరియు శక్తిని అందిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. హృదయ పూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేసిన మద్దిశెట్టి సామేలు ఎన్సిపి పార్టీ ఎన్ డిఏ కూటమి ఎన్వైసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్.

## రామగుండం సేఫ్టీ కవచం: సిటీ పోలీస్ యాక్ట్ అమలు - మహిళా భద్రత పై సీపీ ఫోకస్

**తెలంగాణ పత్రిక మంచిర్యాల్ ఆర్ సి జితేందర్ నవంబర్ 2 :**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పౌరుల భద్రత, ముఖ్యంగా మహిళల స్వేచ్ఛాయుత వాతావరణం కోసం సీపీ అంబర్ కిషోర్ ఝా నడుం బిగించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ (1348 ఫసలీ)లోని నిబంధనలను అనుసరించి ఈ కమిషనరేట్ ప్రాంతంలో సిటీ పోలీస్ యాక్ట్‌ను పూర్తి స్థాయిలో అమలు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. సాధారణంగా నగరాల్లో మెరుగైన శాంతి భద్రతల నిర్వహణకు ఉపయోగించే ఈ చట్టం, కమిషనరేట్ ప్రాంతాన్ని నిఘా నీడలో ఉంచుతుంది. ఈ చట్టం అమలులో భాగంగా, ప్రజలకు ఇబ్బంది కలిగించే అంశాల పై నిషేధాజ్ఞలను విధించడం జరిగింది. ముఖ్య నిషేధాజ్ఞ: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై కఠిన వైఖరి సీపీ ఇచ్చిన ఆదేశాలలో ప్రధాన అంశం – బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞల పొడిగింపు. ఈ నిషేధాజ్ఞలు ఈ నెల 1వ తేదీ నుండి డిసెంబర్ 1వ తేదీ వరకు అంటే సుమారు ఒక నెల రోజుల పాటు అమలులో ఉంటాయి.మహిళా భద్రత: బహిరంగంగా మద్యం సేవించే వ్యక్తుల వలన తరచుగా మహిళలు వేధింపులకు, అసభ్యకర చేష్టలకు గురవుతున్నారు. మహిళలు ఎలాంటి భయం లేకుండా తిరిగే వాతావరణం కల్పించడం. సామాన్య పౌరులకు రక్షణ: కుటుంబాలతో సహా బహిరంగ ప్రదేశాలకు, పార్కులకు, కూడళ్లకు వచ్చే సాధారణ పౌరులకు ఆటంకం కలిగించకుండా చూడడం. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ:బహిరంగ మత్తుపదార్థాల సేవనం ద్వారా పెరిగే గొడవలు, అల్లర్లు మరియు ఇతర చిన్నపాటి నేరాలను నియంత్రించడం. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు సీపీ అంబర్ కిషోర్ ఝా హెచ్చరికల ప్రకారం, సిటీ పోలీస్ యాక్ట్‌లోని సెక్షన్లను ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుంది. కేసుల నమోదు: బహిరంగంగా మద్యం సేవించే వారిపై ఎక్సైజ్ చట్టాలతో పాటు సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తారు. డీసీపీలకు ఆదేశాలు: కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల డీసీపీలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలను పటిష్టం చేయాలని ఆదేశించారు. రౌడీషీటర్లపై నిఘా: పాత రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడకుండా వారిపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ చర్యల ద్వారా రామగుండం కమిషనరేట్ పరిధిలో పండుగల సీజన్ మరియు రాబోయే రోజుల్లో శాంతిభద్రతలను పటిష్టం చేసి, భయరహిత వాతావరణాన్ని అందించాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

# తక్షణమే రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**తెలంగాణ పత్రిక, మంచిర్యాల జిల్లా (చెన్నూర్ ) నవంబర్ 2:**




అకాల వర్షాలు, తుఫానుల వల్ల పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఆదుకోవాలని సిపిఎం (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా–మార్క్సిస్ట్) పార్టీ డిమాండ్ చేసింది. నష్టపోయిన ప్రతీ ఎకరాకు రూ. 50,000/– చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరింది. సమావేశంలో సంకె రవి, మండల కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ. రైతాంగం అప్పులు తెచ్చి, ఆరుగాలం కష్టపడి పంటలు వేశారని, అయితే అకాల వర్షాలు, తుఫానుల కారణంగా చేతికొచ్చిన పంటలు కళ్లముందే నీటి పాలై తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తెచ్చిన అప్పులు ఎలా చెల్లించాలనే దిగులుతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ చేపట్టలేదని సిపిఎం నాయకులు విమర్శించారు. చెన్నూర్ పట్టణంలో కరింభీ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి హాజరయ్యారు. ప్రభుత్వాలు, జిల్లా అధికార యంత్రాంగం తమ డిమాండ్లను పట్టించుకోకపోతే, రైతాంగం అందరూ కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలని సిపిఎం ఈ సందర్భంగా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దాసరి రాజేశ్వరితో పాటు సామల ఉమారాణి, సిడం సమ్మక్క, కుందరపు చంద్రన్న, బండారి రాజేశ్వరి, తుమ్మ రేణుక, అనసూర్య, విజయ, దుర్గక్క తదితరులు పాల్గొన్నారు.

## భారత ఆర్మీ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ పత్రిక నవంబర్ 02 న్యూస్ ప్రతినిధి....**



జూబ్లీహిల్స్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి భారత ప్రభుత్వం మరియు ఆర్మీ పై అసభ్యకరంగా మాట్లాడడం భారత పౌరుడిగా సిగ్గుచేటు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి నాయకులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మండల అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారు భారతదేశంలో ఉన్నటువంటి తెలంగాణకి ముఖ్య మంత్రి అనుకుంటరు లేదంటే పాకిస్తాన్లో ఉన్నటు వంటి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అనుకుంటున్నారు అర్థం అయితలేదు భారత పౌరుని అయినందుకుగాను బాధ్యత రహితంగా మాట్లాడాలని హెచ్చరించారు భారత సైన్యాన్ని కించపరచరా మాట్లాడుతూ సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ మొగులయ్య జిల్లా నాయకులు సందీప్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు మహేష్ నరసింహులు ఉపాధ్యక్షులు విశ్వనాథ్ శ్రీకాంత్ సీనియర్ నాయకులు గణేష్ తుకారం BJYM అధ్యక్షులు శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి రాము మరియు రమేష్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డును కప్పేస్తున్న పిచ్చిమొక్కలను తొలగించినా మాజీ జడ్పీటీసీ ఈసం రమసురేష్

**– ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్తున్న వాహనదారులు**
**– ప్రమాదంలో చనిపోతే ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా**
**– ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ జెడ్పిటిసి**

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం నవంబర్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)**



మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రం పరిధిలోని కోమట్లగూడెం నుండి జంగాలపెల్లి గ్రామం వరకు రహదారికి ఇరువైపులా మొలిచి, కమ్మేసిన పిచ్చి మొక్కలు పెరుగుతూ రోజు రోజుకూ రోడ్డుపైకి వ్యాపిస్తుండటంతో, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా ఒకవేళ అత్యవసర పరిస్థితిలో ముందు వెళుతున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేయాలంటే, వారికి ఆడటం తప్పనిసరి అవుతోందని, ప్రమాదాలు జరగక ముందే తగు చర్యలు తీసుకోవాలని, దీనిపై దీనిపై ప్రత్యేక దృష్టిని సారించిన, మాజీ జడ్పీటీసీ ఈసం రమా సురేష్ స్పందించి, రోడ్డుకు ఇరువైపుల ఆవరించి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు ఇన్ని రోజులు ఈ రోడ్ల పై వెళ్లాలంటే ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని వెళ్లేవారమని, రోడ్డుకు ఇరువైపు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం చాలా సంతోషం కరమని, ప్రజల ప్రాణాలను కాపాడే ప్రయత్నంగా ఇలాంటి జన ఉపయోగకరమైన పని పై దృష్టి సారించినా, మాజీ జడ్పీటీసీ ఈసం రమాసురేష్ కు, జన్మజన్మల ఋణ పడి ఉంటామని, ప్రతిరోజు ఈ రహదారి పై ప్రయాణం చేసే వాహనదారులు, పాదాచారులు, ప్రజలు ఒకరితో, మరొకరు వారి యొక్క ఆనందాన్ని పాలుపంచుకున్నారు.

## నవంబర్ 2న నిర్వహించిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ఆర్గనైజ్డ్ బై నర్మదా ఫోటోకాన్ కరాటే స్పోర్ట్స్ అకాడమీ

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2**




ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు మేధా కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ మధుకర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. మధుకర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి టోర్నమెంట్స్ వల్ల పిల్లల్ని ఎంకరేజ్ చేయచ్చు, ఆడపిల్లలకు ఆత్మ రక్షణకు ఇంకా ఉపయోగం ఉంటుందన్నారు. ఈ విషయం డీఈవో గారికి ఒక లెటర్ అందజేస్తా అని అన్నారు. ప్రతి స్కూల్లో కరాటే ఉండాలని అన్నారు. ఆర్గనైజర్ నర్మద మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సుమారు 500 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో సేట్ పీటర్ స్కూల్ కి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ విశ్వనాథ్ వారి పిల్లలు. కట విభాగంలో రాంచరణ్ గోల్డ్ మెడల్ సాధించాడు, విశ్రూట్ సిల్వర్ మెడల్ సాధించాడు, రేబియాంబ్రీన్, దీక్షిత బ్రోనజ్ మెడల్ సాధించారు. వీరిని మధుకర్ రెడ్డి మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ తో ప్రత్యేకంగా అభినందించారు. ఏజిఆర్ గార్డెన్స్ బట్టుపల్లి, కాజిపేట్ లో నిర్వహించారు. ఈ టోర్నమెంట్ ని విజయవంతం చేసిన సీనియర్ కరాటే మాస్టర్స్ కి నర్మదా అభినందలు తెలిపారు.

తెలంగాణ పత్రిక

సోమవారం,
నవంబర్ 03 2025
కరీంనగర్



## జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్‌లో బూత్ ఇంచార్జులు, ముఖ్య కార్యకర్తల సమావేశం

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రణాళికలో భాగంగా బోరబండ డివిజన్ ఇంచార్జ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బూత్ ఇంచార్జులు మరియు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటరుతో వ్యక్తిగతంగా మమేకం కావడం, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే విధంగా పార్టీ తరఫున చైతన్యం కల్పించాలని సూచించారు. అలాగే, ప్రతి బూత్ స్థాయిలో ఓటర్లతో నిత్య ప్రచారం



కొనసాగిస్తూ, పార్టీ అభ్యర్థి విజయానికి సమిష్టి కృషి చేయాలని బూత్ ఇంచార్జులు మరియు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నమ్మకం సంపాదించడమే విజయానికి మార్గమని ఆయన పేర్కొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు, యువనేత నిత్యం ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఒక మైలురాయి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో ప్రణవ్ బాబు సుడిగాలి పర్యటన

- తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది..
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు...

వీణవంక ప్రతినిధి, నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో ఆలేటి మహేందర్ రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం ఎలుబాక, గంగారం గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి, వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.



తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించడం జరిగింది. అలాగే గంగారాం, కిష్టం పేట గ్రామంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ



అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి, పుల్లూరి కుమార్, మార్కెట్ డైరెక్టర్ సతీష్ నాయకులు చదువు జైపాల్ రెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండలో మొంథా తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2

కేంద్ర ప్రభుత్వం తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలను పంపాలని కోరిన ఎమ్మెల్యే నాయిని. హన్మకొండ నగరంలో మొంథా తుఫాను కారణంగా సంభవించిన నష్టం వర్ణనాతీతమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 100కు పైగా కాలనీలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు కుటుంబాలతో సహా నీటిలో చిక్కుకు పోయిన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యల్‌డిఆర్‌ఎఫ్ బృందాలు రాత్రింబగళ్ళు సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, నీటి మట్టం ఎక్కువగా ఉండటం వల్ల పూర్తి స్థాయి సహాయం అందించడం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హన్మకొండకు చేరుకుని ముంపుకు గురైన కాలనీలను పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారని ఆయన తెలిపారు. ముంపు ప్రభావిత కుటుంబాల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించనున్నదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే, అన్ని శాఖల అధికారులను క్షేత్ర స్థాయిలో దింపి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు. నాయిని రాజేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హన్మకొండలో చోటుచేసుకున్న ఈ భారీ విపత్తును ప్రత్యేక దృష్టితో పరిగణించి, కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేసి, ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ప్రజలు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కోల్పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని



రకాల సహాయక చర్యలు జరుగుతు న్నాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాలనీల్లోని యువత, విద్యార్థులు ప్రభుత్వం చేపడుతున్న సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.

# భవిష్యత్తులో ఇలాంటి సమస్య తలెత్తకుండా చూడాలి

వరంగల్ జిల్లా/గీసుగొండ నవంబర 2 తెలంగాణ పత్రిక

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ వద్ద గల నాలను, రాళ్ళమాటు చెరువు మత్తడిని కలెక్టర్ పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ పరిసరాలను కలెక్టర్ పరిశీలించి వర్షపు నీరు పార్క్ ప్రాంతంలోకి ఎలా ప్రవేశించిందని, దానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. రాళ్ల మాడు చెరువు, పార్కు కు పై భాగం లో ఉన్న బొల్లి కుంట, సంగెం గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్టైల్ పార్క్‌లో చేరుకున్నదని అధికారులు వివరించారు. పరిశ్రమల కార్యకలాపాల



కు అంతరాయం కలగకుండా నాలా రిటేనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు అధికారులను సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా తగిన శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సంగెం మండలానికి వెళ్లే రహదారిలో



గల కల్వర్టును కలెక్టర్ పరిశీలించి కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ డిఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎన్నారై తాండ్ర వెంకటేశ్వరరావు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న





- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండల కేంద్రంలోని, పొగళ్లపల్లి, గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు,తాండ్ర నారాయణ రావు, కుమారుడు ఎన్నారై ,తాండ్ర వెంకటేశ్వరరావు,(వెంకట్),కవిత, దంపతులు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో ఆదివారం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వేమా రాంబాబు, సోదరుని కుమార్తెల పుష్పాలంకరణ వేడుకల్లో, కొత్వాల, పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, ఉండేటి శాంతి వర్ధన్, పాకాలపాటి రోశయ్య చౌదరి,అలెక్స్, చింతలచెరువు రమేష్,వేమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రమాదాలకు నిలయంగా మూలమలుపులు'



సదాశివనగర్, నవంబర్2(తెలంగాణ పత్రిక):

మూలమలుపులను గుర్తించే విధంగా సూచిక బోర్డులు లేకపోవడంతో,ఎక్కడ మూల మలుపులు ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ నుంచి యాచారం తండా నుంచి నిజామాబాద్ వెళ్లే రహదారిలో మూలమలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్ల వెంట చెట్లు భారీగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వావాహనదారులు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్




వేములవాడ, నవంబర్, 02, తెలంగాణ పత్రిక.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని బంజారా నగర్ ఆనంద్ నగర్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి వర్షా,మాజీ ఎంఎల్సీ రాముల నాయక్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు..ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్ ,రాముల నాయక్ తో కలిసి సరదాగా చాయ్ పెట్టి దోసలు వేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ నుంచి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపు నిచ్చారు.

## పెద్దమడూరులో ఘనంగా శివ కళ్యాణం





దేవరుప్పుల, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పెద్దమడూరులోని శివాలయంలో ఆదివారం ఘనంగా శివ కళ్యాణం జరిగింది. శ్రీ నాగేశం మహాదేవస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగగా గ్రామానికి చెందిన భక్తులు అనేకమంది తిలకించి పులకించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవగిరి సంతోష్ శర్మ ఆచార్యత్వలో, మూటకోడూరు వివేక్ శర్మ, రోజ అర్చక దంపతులు గ్రామ ప్రజల సహకారంతో శివ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బుక్క రమేష్, బుక్క వెంకన్న, శ్యామల సుధాకర్ రెడ్డి, నల్ల ఉమేష్, బలిజ సిద్దేశ్వర్, నరసయ్య, రాజు, తదితరులు పాల్గొనగా కళ్యాణ పట్టు వస్త్రాలు గ్రామానికి చెందిన ఆకవరం వెంకట్ రెడ్డి సమర్పించారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్‌లో బూత్ ఇంచార్జులు, ముఖ్య కార్యకర్తల సమావేశం

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రణాళికలో భాగంగా బోరబండ డివిజన్ ఇంచార్జ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బూత్ ఇంచార్జులు మరియు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో ప్రతి ఓటరుతో వ్యక్తిగతంగా మమేకం కావడం, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉండే విధంగా పార్టీ తరఫున చైతన్యం కల్పించాలని సూచించారు. అలాగే, ప్రతి బూత్ స్థాయిలో ఓటర్లతో నిత్య ప్రచారం



కొనసాగిస్తూ, పార్టీ అభ్యర్థి విజయానికి సమిష్టి కృషి చేయాలని బూత్ ఇంచార్జులు మరియు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల నమ్మకం సంపాదించడమే విజయానికి మార్గమని ఆయన పేర్కొన్నారు.



ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు, యువనేత నిత్యం ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి ఒక మైలురాయి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ప్రణవ్ బాబు సుడిగాలి పర్యటన

- తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది..
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు...

వీణవంక ప్రతినిధి, నవంబర్ 2 ( తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్ వీణవంక మండలంలోని గంగారం గ్రామంలో ఆలేటి మహేందర్ రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎలుబాక, గంగారం గ్రామంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి, వ్యవసాయ అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది.



తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని ఆదేశించడం జరిగింది. అలాగే గంగారాం, కిష్టం పేట గ్రామంలో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ



అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతి రెడ్డి, పుల్లూరి కుమార్, మార్కెట్ డైరెక్టర్ సతీష్ నాయకులు చదువు జైపాల్ రెడ్డి, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండలో మొంథా తుఫాను ప్రభావ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 2

కేంద్ర ప్రభుత్వం తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని, జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందాలను పంపాలని కోరిన ఎమ్మెల్యే నాయిని. హన్మకొండ నగరంలో మొంథా తుఫాను కారణంగా సంభవించిన నష్టం వర్ణనాతీతమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుమారు 100కు పైగా కాలనీలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు కుటుంబాలతో సహా నీటిలో చిక్కుకు పోయిన ఈ క్లిష్ట పరిస్థితుల్లో యల్‌డిఆర్ఎఫ్ బృందాలు రాత్రింబగళ్ళు సహాయక చర్యలు కొనసాగిస్తున్నప్పటికీ, నీటి మట్టం ఎక్కువగా ఉండటం వల్ల పూర్తి స్థాయి సహాయం అందించడం కష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హన్మకొండకు చేరుకుని ముంపుకు గురైన కాలనీలను పరిశీలించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారని ఆయన తెలిపారు. ముంపు ప్రభావిత కుటుంబాల పునరావాసం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించనున్నదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. అలాగే, అన్ని శాఖల అధికారులను క్షేత్ర స్థాయిలో దింపి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారని వెల్లడించారు. నాయిని రాజేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హన్మకొండలో చోటుచేసుకున్న ఈ భారీ విపత్తును ప్రత్యేక దృష్టితో పరిగణించి, కేంద్ర బృందాలను పంపి నష్టాన్ని అంచనా వేసి, ప్రధానమంత్రి సహాయ నిధి నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లను, ఆస్తులను కోల్పోయిన పేద ప్రజానీకాన్ని ఆదుకోవడం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు.



ప్రజలు ఈ క్లిష్ట సమయంలో ధైర్యం కోల్పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం పక్షాన అన్ని రకాల సహాయక చర్యలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కాలనీల్లోని యువత, విద్యార్థులు ప్రభుత్వం చేపడుతున్న సహాయక కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొని, తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం.

## భవిష్యత్తులో ఇలాంటి సమస్య తలెత్తకుండా చూడాలి

వరంగల్ జిల్లా/గీసుగొండ నవంబర 2 తెలంగాణ పత్రిక

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో వరద నీరు చేరిన పరిస్థితిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టెక్స్టైల్ పార్క్ వద్ద గల నాలను, రాళ్ళమాటు చెరువు మత్తడిని కలెక్టర్ పరిశీలించారు. టెక్స్టైల్ పార్క్ పరిసరాలను కలెక్టర్ పరిశీలించి వర్షపు నీరు పార్క్ ప్రాంతంలోకి ఎలా ప్రవేశించిందని, దానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాళ్ల మాడు చెరువు, పార్కు కు పై భాగం లో ఉన్న బొల్లి కుంట, సంగెం గ్రామాల నుండి వరద నీరు ప్రవహించి టెక్స్టైల్ పార్క్‌లో చేరుకున్నదని అధికారులు వివరించారు. పరిశ్రమల కార్యకలాపాల



కు అంతరాయం కలగకుండా నాలా రిటెనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టుటకు చర్యలు అధికారులను సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా తగిన శాశ్వత చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సంగెం మండలానికి వెళ్లే రహదారిలో



గల కల్వర్టును కలెక్టర్ పరిశీలించి కల్వర్టును బలోపేతం చేయుటకు మరమ్మతులు చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ సునీత, ఆర్ అండ్ బి ఈఈ, డీఈ వేణు, తాహసిల్దారులు రియాజుద్దీన్, రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ఎన్నారై తాండ్ర వెంకటేశ్వరరావు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న





- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండల కేంద్రంలోని, పాగళ్లపల్లి, గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తిశేషులు,తాండ్ర నారాయణ రావు, కుమారుడు ఎన్నారై ,తాండ్ర వెంకటేశ్వరరావు,(వెంకట్),కవిత, దంపతులు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకల్లో ఆదివారం,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వేమా రాంబాబు, సోదరుని కుమార్తెల పుష్పాలంకరణ వేడుకల్లో, కొత్వాల, పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, ఉండేటి శాంతి వర్ధన్, పాకాలపాటి రోశయ్య చౌదరి,అలెక్స్, చింతలచెరువు రమేష్,వేమా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రమాదాలకు నిలయంగా మూలమలుపులు'



సదాశివనగర్, నవంబర్2(తెలంగాణ పత్రిక):

మూలమలుపులను గుర్తించే విధంగా సూచిక బోర్డులు లేకపోవడంతో,ఎక్కడ మూల మలుపులు ఉన్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ నుంచి యాచారం తండా నుంచి నిజామాబాద్ వెళ్లే రహదారిలో మూలమలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేక పోవడంతో పాటు రోడ్ల వెంట చెట్లు భారీగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వావాహనదారులు కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విప్ ఆది శ్రీనివాస్




వేములవాడ, నవంబర్, 02, తెలంగాణ పత్రిక.

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ లోని బంజారా నగర్ ఆనంద్ నగర్ లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి వర్షా,మాజీ ఎంఎల్సీ రాముల నాయక్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు..ప్రచారంలో భాగంగా విప్ ఆది శ్రీనివాస్ ,రాములు నాయక్ తో కలిసి సరదాగా చాయ్ పెట్టి దోసలు వేశారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు..జూబ్లీహిల్స్ ఉప ఏన్నికల్లో నవీన్ యాదవ్ నుంచి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విప్ పిలుపు నిచ్చారు.

## పెద్దమడూరులో ఘనంగా శివ కళ్యాణం





దేవరుప్పుల, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):

మండలంలోని పెద్దమడూరులోని శివాలయంలో ఆదివారం ఘనంగా శివ కళ్యాణం జరిగింది. శ్రీ నాగేశం మహాదేవస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరగగా గ్రామానికి చెందిన భక్తులు అనేకమంది తిలకించి పులకించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. దేవగిరి సంతోష్ శర్మ ఆచార్యత్వలో, మూటకోడూరు వివేక్ శర్మ, రోజ అర్చక దంపతులు గ్రామ ప్రజల సహకారంతో శివ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బుక్క రమేష్, బుక్క వెంకన్న, శ్యామల సుధాకర్ రెడ్డి, నల్ల ఉమేష్, బలిజ సిద్దేశ్వర్, నరసయ్య, రాజు, తదితరులు పాల్గొనగా కళ్యాణ పట్టు వస్త్రాలు గ్రామానికి చెందిన ఆకవరం వెంకట్ రెడ్డి సమర్పించారు.

# సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్

**- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 02





కల్వకుర్తి మండలం ఎల్లికట్ల గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు,గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేక,ఆరోగ్యంపై తగిన అవగాహన లేక చిన్న సమస్యలు కూడా పెద్దలు సమస్యలుగా మారి ఇబ్బందిపడుతున్న నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ వ్యాప్తంగా "సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా" కార్యక్రమంలో బాగంగా ఏర్పాటు చేస్తున్న"సుంకిరెడ్డి - ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్" సేవలను ఉద్దేశించి సుంకిరెడ్డి మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ద్వారా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా అనే కార్యక్రమంతో నియోజకవర్గం నిరుపేద కుటుంబాలకు అండగా ఉండేందుకు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచామని,అలాగే కంటి సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేద ప్రజల ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ చూపునందించే ప్రయత్నం చేస్తున్నామని వీటితో పాటు గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాలు ఆర్థిక భారంతో వైద్య పరీక్షలు నిర్లక్ష్యం చేస్తున్నారని మా ముఖ్య ఉద్దేశ్యం వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం,వారికి తగిన నివారణ చర్యలను సూచించడం,గ్రామ స్థాయిలో ప్రజలలో ఆరోగ్య అవగాహన కల్పించడం,అందుకే ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని ప్రారంభించి,క్యాంపులో సీబీపీ,క్రియేటిన్,టోటల్ బిలిరుబిన్, ఆర్బీఎస్, కొలెస్ట్రాల్,ట్రిగ్లిసరైడ్స్ వంటి ముఖ్యమైన దయాగ్నొస్టిక్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని, తెలుపుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని ఎల్లికట్ల క్యాంప్ లో దాదాపు 300 మందికి పైగా హాజరవ్వగా 239 మందికి విజయవంతంగా పరీక్షలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం గురించి ఇంత గొప్ప ఆలోచనతో ముందుకు వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ"ఇంత విలువైన పరీక్షలు మా వద్దకే వచ్చి మా గ్రామంలోనే ఉచితంగా నిర్వహించి,రిపోర్ట్స్ అందజేశారని,అలాగే రిపోర్ట్స్ మేరకు డాక్టర్ సూచనలు, సలహాలు ఈ క్యాంప్ ద్వారా ఆరోగ్యానికి సంబందించిన వ్యాధులను ముందు నిర్ధారణతో తగిన జాగ్రత్తలు పాటిస్తూ మన ఆరోగ్యం పట్ల మనం పూర్తి బాధ్యతతో ఉండొచ్చని,మా గ్రామ ప్రజలకు ఒక మంచి అవకాశాన్ని చేరువ చేసి మాకు తోడుగా నిలిచిన సుంకిరెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సర్పంచులు లింగమయ్య, కృష్ణయ్య గ్రామస్తులు బంగారయ్య,మధు, మల్లారెడ్డి,మధు సూదన్ రెడ్డి, కేశవులు, రవి,నంద్య నాయక్ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ పిలుపు..**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 02



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేటు ఆసుపత్రుల అడ్డగోలు దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రేపు జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్వో కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని కి పిలుపునిచ్చింది అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఉన్నటు వంటి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరిపడా డాక్టర్లు వైద్య సిబ్బంది వైద్య పరికరాలు మందులు ఇతర వసతులు లేక ఈ రోగాల సీజన్ నడుస్తున్న తరుణంలో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మనిషి ఒక పూట తిండి లేకుండా బ్రతకగలడని కానీ ఆరోగ్యం చేయించినప్పుడు తక్షణ వైద్యం అందకపోతే మనిషి ప్రాణానికే ప్రమాదం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కల్పించడం లో వైద్యరంగం విఫలమైందని అలాగే జిల్లాలో ఇష్టానుసారంగా ఏర్పాటున ప్రైవేటు ఆసుపత్రులు ప్రభుత్వ నిబంధనలను తుంగలలో తొక్కి అడ్డగోలు గా ఫీజులు వసూలు చేస్తూ పేద మధ్య తరగతి రోగులను ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు ఈ విధానాలపై సిపిఐ చాలాకాలంగా ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారులను సంప్రదించిన ఫలితం లేక పోయింది అందుకే జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యల న్నీ తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు ఈ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి పార్టీ శ్రేణులు పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఫయాజ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ హాజరవు తారని వారు వివరించారు.

# రామన్నగూడెం శివ పార్వతి ఇసుక క్వారీలో భారీ కుంభకోణం

**- పట్టించుకోని టీజీ ఎండిసి అధికారులు.**

వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) నవంబర్ 2





ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆలుబాక పంచాయతీ పరిధిలో రామన్న గూడెం శివ పార్వతి ఇసుక క్వారీలో 65 లక్షల అవినీతి కుంభకోణం జరిగిందని అనుమతి లేకుండా సొసైటీ సభ్యులను మోసం చేసి రేసింగ్ కాంట్రాక్టర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అంతేకాక పక్కనే ఉన్న బోధపురం ఇసుక క్వారీలో తీయవలసిన ఇసుకను అయిపోయిన రామన్నగూడెం ఇసుక క్వారీ లో తీసి భారీ అక్రమాలకు పాల్పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న సొసైటీ సభ్యులు గ్రామస్తులు రేసింగ్ కాంట్రాక్టర్లు నిలదీసి రేసింగ్ కాంట్రాక్టర్లకి గ్రామస్తులకు సొసైటీ సభ్యులకు మద్దెల వాగ్వాదం జరిగింది రేసింగ్ కాంట్రాక్టర్లు సొసైటీ సభ్యులు గ్రామస్తులు వెంటనే ఇసుక లోడింగ్ చేయవద్దని అడ్డుకో వడంతో రేసింగ్ కాంట్రాక్టర్లు గ్రామస్తులని సొసైటీ సభ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇక్కడ ఆదివాసీల కు ఇంత అన్యాయం జరుగుతున్నా టిఎంఎండిసి అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు టీజీఎండిసి అధికారులకు ముడుపులు అందాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తా ఉండరు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంత అన్యాయం జరుగుతా ఉతీస్తారు ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని ఐటీడీఏ పీవో దగ్గరికి వెళ్లిన పట్టించుకోవడం లేదని సొసైటీ సభ్యులు వారి ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి శివ పార్వతి ఇసుక ర్యాంపు సమస్యను ఐటీడీఏ పిఓ తో మాట్లాడి మా సొసైటీ సభ్యులు సమస్యలు పరిష్కరించాలని మజ్జ వెంకటేష్, రంగయ్య,గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను వేడుకుంటున్నారు.

# మృతుని కుటుంబానికి అయ్యప్ప సేవా సమితి ఆర్థిక సహాయం అందజేత

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన బుర్కా ప్రశాంత్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, ఆ నిరుపేద కుటుంబానికి ఎలాంటి ఆదెరువు లేక, ఆర్థికంగా చితికిపోయిన ఆ కుటుంబం బిక్కు బిక్కు మంటూ దీనంగా ఆదరించే వారి కోసం ఎదురు చూస్తున్న తరుణంలో, కొత్తగూడ మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో, బుర్కా ప్రశాంత్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆకాంక్షతో, వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయంఅందించి తమ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం గోవర్ధన గురు స్వామి, అయ్యప్ప స్వాముల ఆలోచన మేరకు అవసరమైన గోడలను నిర్మించేందుకు అయ్యప్ప సేవా సమితి వారు హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వీరి లాగా ఆదరించే మనసున్న మహారాజులు ఎవరైనా గాని, స్వచ్ఛంద సంస్థలు గాని, అదేవిధంగా ప్రభుత్వం ఆర్థికంగా చితికిపోయి ఆదరణ కరువైన, ఇద్దరు చిన్నపిల్లలు కలిగిన, ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కిష్టాపురం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వాసం వీరస్వామి, యాదగిరి కిరణ్ కుమార్, అజ్మీర రాజన్న, వట్టం సుదర్శన్, వేయికండ్ల జితేందర్, మల్లెల వీరస్వామి, వాసం సురేష్, గుగులోతు వీరన్న, డాక్టర్ కృష్ణ, వాసం వెంకన్న, భానోత్ నరేష్, అజ్మీర రమేష్ నాయక్ తో పాటు, అయ్యప్ప స్వాములు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నల్ల నరసింహులు వర్ధంతిని విజయవంతం చేయండి

దేవరుప్పుల నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):



ఈనెల 5న కడవెండిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు స్వర్గీయ నల్ల నరసింహులు 32వ వర్ధంతి విజయవంతం చేయాలని మనఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేవరుప్పులలో ఆయన మాట్లాడుతూ వివిధ ప్రజా సంఘాల సహకారంతో నిర్వహించబడే శ్రీ నల్ల నరసింహులు 32వ వర్ధంతి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి అధికార ప్రతినిధి డాక్టర్ ఆవుల వెంకట యాదవ్, కొత్తగట్టు మల్లన్న, కార్యదర్శి గుణగంటి చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శి బ్రహ్మయ్య, కస్తూరి అశోక్, జంగాల శివకుమార్, కొంగ నరేష్, పవన్ కుమార్, సోమయ్య యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

పాలకీడు తెలంగాణ పత్రిక నవంబర్ (02)

తేదీ 3 .11. 2025 సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ లోని సబ్ డివిజన్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించబడును. కావున పాలకీడు మండలంలోని విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తు ను ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సమస్యల పై దరఖాస్తు చేసుకోన వచ్చును. ఏ.ఇ/విద్యుత్ శాఖ పందిరి శ్రీనివాస్ పాలకీడు మండలం.

# 26న మాదిగ వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి,

**- వనభోజనాల నిర్వాహకులు,చదలవాడ సూరి మాదిగ**





కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ యువకులు, విద్యార్థులు, కళాకారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరు అయ్యి డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, మాదిగ వనభోజనాల కరపత్రాలను విడుదల చేసినారు. ఈ సందర్భంగా గూడెల్లి యాకయ్య, మంద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 26వ తారీఖున భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదిగ వనభోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ వనభోజన కార్యక్రమానికి కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రతి పల్లె నుంచి యువకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రతి కుటుంబం కూడా ఈ వనభోజనాల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని, మన ఐక్యతను చాటాలని కోరినారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మోదుగు జోగా రావు, కో కన్వీనర్ వేల్పుల భాస్కర్, వానపాకుల రాంబాబు, తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, కొప్పుల రమేష్ మాదిగ, ఉలవులపూడి జానకిరామ్, గుండేటి వెంకట్, రాములు పుల్లూరి కుమార్, దూడపాక శివ ప్రసాద్, కత్తి బాలకృష్ణ, కేశపాక వెంకటేశ్వర్లు, తోకల వెంకటేశ్వర్లు, బొట్ల శ్రీను, గణిపాక సుధాకర్, ఐలపొంగు సురేష్, మొగిలిపాక మురళీకృష్ణ, ప్రవీణ్, ఇనపనూరి రమేష్, కుంపటి నాగరాజ్, చదలవాడ సామిల్, కాకటి బాబు, ఓదెల శంకర్, కండే చంద్ర కుమార్, కోతర్ల యశ్వంత్ కుమార్, డేవిడ్, చదలవాడ రాము, ముస్కూరి ప్రభు, చుట్టుగుళ్ళ రాంబాబు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. స్థలం:- లక్ష్మీదేవి పల్లి మండలం రామచంద్ర డిగ్రీ కాలేజ్ ఎదురుగా మామిడి తోట.

# మాదర బోయిన చరిత శ్రీ రాష్ట్ర స్థాయికి ఎంపిక




(తెలంగాణ పత్రిక నవంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా మద్దులపల్లి గ్రామం, ఏదులపురం మున్సిపాలిటీకి చెందిన విద్యార్థిని మాదర బోయిన చరిత శ్రీ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో తన ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం హర్షణీయమని స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వయసు లోనే క్రీడల రంగంలో ఆమె చూపుతున్న కృషి, పట్టుదల, సాధన ఈ విజయం సాధించడానికి కారణమయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు.గ్రామానికి మాత్రమే కాకుండా మొత్తం ఏదులపురం మున్సిపాలిటీకి గర్వకారణంగా నిలిచిన చరిత శ్రీ మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, క్రీడా ప్రేమికులు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చిన్నపాటి ప్రాంతం నుండి రాష్ట్రస్థాయికి వెళ్ళే ప్రతిభ గుర్తింపు పొందడం అన్ని క్రీడా రంగంలో ఉన్న విద్యార్థులకు ఆదర్శమని వారు పేర్కొన్నారు.

## వర్షానికి తడిసిన ధాన్యం కుప్పలు

-ప్రభుత్వమే ఆదుకోవాలి మహిళా రైతు ఆవేదన.



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 2.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో వర్షానికి ఆరెకరాలు ధాన్యం కుప్పలు తడిసిపోవడం జరిగింది. అధిక వర్షం రావడంతో ఆరబోసిన వడ్ల కుప్పలు వరదలతో రోడ్డు పాలయ్యాయి.మహిళా రైతు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆమె ప్రభుత్వానికి కోరారు. తడిసిన వడ్లు కొనుగోలు కేంద్రాలలో కాటా చేసి ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి మహిళా రైతు కొండమ్మ కోరింది.

## షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి

-జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

కామారెడ్డి ,నవంబర్ 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పార్టీ ప్రాణంగా, సిద్ధాంతాలను నమ్ముకుని కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకునిగా ఉంటున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆదివారం కామారెడ్డిజిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక దశలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉపముఖ్యమంత్రి పదవి ఇస్తామని ఆఫర్ చేసిన పార్టీ మారకుండా, పార్టీ కోసం పని చేసిన షబ్బీర్ అలీ కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి, మంత్రిని చేయాలని పేర్కొన్నారు. ఏ పదవులు ఉన్నా లేకున్నా పార్టీ కోసం తన కోన ఊపిరి వరకు పార్టీలోనే కొనసాగుతానని ఏనాడో ప్రకటించిన కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్ముకున్న నాయకుడు షబ్బీర్ అలని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న లేకున్నా, పార్టీ కోసం పనిచేసిన నాయకులకు తగిన పదవుల ఇచ్చి గౌరవించాలని, కష్ట కాలంలో పార్టీ కోసం ఎన్ని కష్టాలు పడ్డారో గుర్తించాలని సూచించారు. పది కాలాలపాటు పార్టీ అధికారంలో ఉండాలంటే కష్టపడిన వారిని గుర్తించాలని సూచించారు.

## పేదల పట్ల ఒకలా ధనవంతుల పట్ల మరొకల వ్యవహరించడమేనా హైడ్రా గొప్పతనం

-మూసి నదిపై నిర్మిస్తున్న భవనాలను సందర్శించిన బీఆర్ఎస్ నేతలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 2 తెలంగాణ పత్రిక

మూసీ నదిపై నిర్మిస్తున్న భవనాలను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కార్తీక్ రెడ్డి హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తినడమే కాకుండా ఎంతో మంది ఎన్నో ఏళ్లుగా కష్టపడి సంపాదించి కట్టుకున్న ఇళ్లను కులగొట్టి పేద ప్రజల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. నార్సింగ్ లోని మూసినది పై నిర్మిస్తున్న భవనాలను బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తదితరులు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారిపట్ల ధనవంతులు పట్ల ఒకేలాగ వ్యవహరించాల్సిన హైడ్రా పేదవారి ఇళ్లను కులగోడుతూ,మూసీ నదిపై నిర్మిస్తున్నాన ఇలాంటి భారీ భవనాల జోలికి వెళ్లకుండా ఉండడం పట్ల ప్రభుత్వ వైఖరి అర్థమవుతుందని ఇది కేవలం పేదవారి ఇల్లు కూలగొట్టి పెద్దవాల నుండి డబ్బులు దండుకోవడానికి రేవంత్ రెడ్డి హైడ్రాను తెచ్చారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

-నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోనీ పత్తి రైతులు నెక్కొండ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో, భవాని కాటన్ జిన్నింగ్ మిల్లు లో ఏర్పాటు చేసిన సిసిఐ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మధ్య దళారులను నమ్మకుండా తేమ శాతాన్ని బట్టి ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని, పత్తి తేమశాతం 8 నుండి 12% వరకు ఉండేలా రైతులు పత్తిని సిసిఐకి తీసుకురావాలి. సీసీఐ లో 8 శాతం ఉండే పత్తికి రూ. 8110. 9 శాతం ఉండే పత్తికి రూ. 8028. 10 శాతం ఉండే పత్తికి రూ. 7947. 11 శాతం ఉండే పత్తికి రూ.7866. 12 శాతం ఉండే పత్తికి రూ. 7785 మద్దతు ధర లభిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సమ్మెట శ్రీనివాస్ గౌడ్, కందిక సుమలత లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు రోడ్డుపై ధర్నా

-మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 2



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పై విమర్శలు చేసినందుకు రేవంత్ రెడ్డి వాక్యాలకు నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై ధర్నా కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు కోడె రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు అనంతరం రమేష్ మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొన్నటి రోజున ఎన్నికలల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండించారు. మోదీ పాకిస్తాన్ టెర్రరిస్టుల పుల్వామా దాడికి సైనిక ప్రతి చర్యగా ఆపరేషన్ సింధూర్ చేసి దేశ గర్వం, ప్రజల విశ్వాసానికి ప్రతిగగా నిలిచారు అలాంటి నాయకుడిపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయటమేనన్నారు రేవంత్ రెడ్డి వెంటనే ప్రజల ముందు క్షమాపణ చెప్పి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లాభం కోసం వ్యక్తిగత స్థాయిలో దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని రేవంత్ రెడ్డి మాటల వెనుక దాగి ఉన్న కాంగ్రెస్ కుట్రను ప్రజలు గుర్తించారని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్వోత్తమ్ సత్యం చంద్రం యాదవ్ శ్రీనివాస్ రమేష్ నవీన్ నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీల ఓట్లే అవసరమా? లంబాడిల ఓట్లు అవసరం లేదా?

-జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి, సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపవట్ సుమన్ నాయక్

మఠంపల్లి, నవంబర్ 2(తెలంగాణ పత్రిక)





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోర్ బండ లో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి సపవట్ సుమన్ నాయక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలిపిస్తే ఇక్కడ ఉన్న ప్రజ సమస్యలను తీరుస్తానని వాగ్దానం చేయడం జరిగింది. జూబ్లీహిల్స్ ప్రజలందరినీ తన కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కాగా ఇప్పటివరకు లంబాడ ప్రజలు దాదాపుగా 40 లక్షల మంది ఉన్న ఈ వర్గానికి ఒక మంత్రి పదవి కూడా ఇవ్వలేదు ఎందుకు ఇవ్వలేదు సీఎం రేవంత్ రెడ్డి గారు సమాధానం ఇవ్వాలి జూబ్లీహిల్స్ బంజారా నగర్ లో లంబాడలకు మంత్రి పదవి ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.అంతేకాకుండా లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సీఎం తర్వాత సీఎం అంటున్న ఉత్తంకుమార్ రెడ్డి గారు లంబాడి లకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని లంబాడి జాతి ఆరోపిస్తుంది. అదేవిధంగా మీరు ఆ విధంగా కున్నట్లయితే హుజూర్ నగర్ నియోజకవర్గంలో లంబాడి ఓట్ల మీద గెలిచిన ఉత్తమ కుమారుడు తక్షణమే రాజీనామా చేసి వెళ్లిపోవాలి అన్ని డిమాండ్ చేశారు.మీకు చిత్తశుద్ధి ఉంటే లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఆరోపించారు. అంతేకాకుండా హుజూర్ నగర్, కోదాడని అభివృద్ధి చేసిన అంటునారు కదా మీ అభివృద్ధి పథకాల మీద చర్చకు రావాలని సవల్ విసిరారు. అదేవిధంగా హుజూర్ నగర్ లో జాబ్ మేళా పెట్టారు కదా ఎంతమందికి జాయినింగ్ రిపోర్టు ఇచ్చారో ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు నిరుద్యోగులకు 3 016, గుర్రంపోడు రైతులకి పట్టాలు ఇస్తా అన్న మాట వాస్తవం కాదా ఎప్పటిలోగా రైతులకు పట్టాలిస్తా రో నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారు చెప్పాలని డిమాండ్ చేశారు. మైనారిటీ ఓట్ల కోసం ఆరాటపడిన కాంగ్రెస్ లంబాడిలపై సవతి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు.

# కోటగిరిలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

-మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో..

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 3.



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ షాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో పాలభిషేకం ఘనంగా నిర్వహించారు. వర్షాకాలం పంటకు రైతులకు బోనస్ డబ్బులు రైతు ఖాతాలో వెయ్యటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ కోటగిరి మండల కేంద్రంలో కొన్ని పార్టీల వారు ప్రజలకు తప్పు దోవ పట్టించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి బద్నాం చేయడం సరికాదన్నారు. వివిధ పార్టీల నాయకులు వారి రాజకీయ లబ్ధి కోసం రోడ్లపై వచ్చి ఆందోళన పేరుతో రాస్తారోకో ధర్నాలు చెయ్యడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం వారు వ్యవసాయ రంగంలో రైతులకు, ప్రజలకు చేసింది ఏమీ లేదని, గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద బడ్జెట్ లేకపోయినా రైతుల కోసం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలో అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. రైతులకు బోనస్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. బోనస్ వేయడంతో రైతులు ఆనందంతో ఉన్నారన్నారు రైతుల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరుపేద ప్రజలు ఇందిరమ్మ ఇల్లు కట్టుకుంటే వారికి కూడా ఎప్పటికప్పుడే బిల్లులు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి మార్కెట్ కమిటీ చైర్మన్ గైక్వాడ్ హనుమంతు సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ దేశాయ్ ఏఎంసి డైరెక్టర్లు శంకర్ యశ్వంత్ ఎత్తోండ కాంగ్రెస్ నాయకుడు ఖాదర్ రైతులు యాద్గార్ పూర్ ఆనంద్ కొత్తపల్లి పుప్పల దత్తాత్రి రాజయ్య కాయ్యపల్లి సాయిలు మైనార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై తిరిగే ఆవుల రక్షణపై శ్రద్ధసరే

-గోవధశాలలనూ అధికారులు మూయించాలి..

-హిందూవాహిని జిల్లా సహ సంయోజక సాయికుమార్

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 02 (తెలంగాణ పత్రిక)



రోడ్లపై తిరిగే గోవుల రక్షణపై అధికారులు తీసుకుంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్లు హిందూవాహిని జిల్లా సహ సంయోజక్ ఉయ్యంకార్ సాయికుమార్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ గోవధశాలను మూసివేయించాలని సాయికుమార్ డిమాండ్ చేశారు. గోవధకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరంగా కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఆవులను పట్టించుకోని యాజమానులకు మాత్రమే శిక్షలు వేసి, వాటిని వధించే వారిని మాత్రం వదిలివేయడం విడ్డూరంగా ఉందన్నారు. గోవధకు పాల్పడ్డవారిపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు నమోదు చేయాలని ఉన్నా తెలంగాణాలో అమలుచేయకపోవడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైద్రాబాదులో గోరక్షక్ ప్రశాంతుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఆయన జిల్లాలో అలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి గోవధశాలలను మూసివేసి, చర్యలు చేపట్టాలని ఉయ్యంకార్ సాయికుమార్ సూచించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ముస్లీం ఓట్లకోసం దేశాన్ని అవమానించడం సిగ్గుచేటు

-హామీల గురించి మాట్లాడే ధైర్యం ముఖ్యమంత్రికిలేదు..
-దేశాన్ని అభివృద్ధిబాటలో నిలిపిన బిజెపి ప్రభుత్వం
-ముఖ్యమంత్రి వ్యాఖ్యలకు నిరసనగా నేతల ఆందోళన

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)



రెండేళ్ళక్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గురించి పట్టించుకోకుండా గుడ్డిగా పరిపాలన సాగిస్తున్నాదని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్, మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆరోపించారు. భారత ప్రధాని నరేంద్రమోదీ, కిషన్ రెడ్డి, బండి సంజయిపై ముఖ్యమంత్రి రేవంతరెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి శ్రేణులు ఆదివారం కమాన్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, ఒకవర్గం ఓట్లకోసం, ఆ వర్గాన్ని సంతృప్తిపరచడానికి ముఖ్యమంత్రి స్థాయిని మరిచి దిగజారి మాట్లాడటం పట్ల మండిపడ్డారు. పహాల్గంపై దాడిచేస్తే బదులుగా ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ దేశాన్ని ప్రపంచమే నివ్వరపోయేలా దెబ్బతీయడం జరిగిందని తెలిపారు. ముస్లీములను సంతృప్తిపరచడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ మాజీ క్రికెటర్ అజహారుద్దినుకు మంత్రిపదవి ఇవ్వడం, కాంగ్రెసుకు ఓట్లు వేయకపోతే పథకాలు రద్దు అవుతాయంటూ ఓటర్లను బెదిరించడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని వారు పేర్కొన్నారు. అభివృద్ధిలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన బిజెపి నేతలపై అనుచిత వాక్యాలు చేయడం రేవంతరెడ్డి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరచడంలో విఫలమై అతితక్కువ కాలంలో ప్రజల ఛీదరింపులను మూటగట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఎద్దేవా చేశారు. గతంలో ఇలాంటి నీతిమాలిన ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడు చూడలేదని, కోట్లాది రూపాయలు వెచ్చించి తెలంగాణరాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నిలిపిన బిజెపి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిధులకోసం ప్రధాని ముందు మోకరిల్లడం, రాష్ట్రానికి వచ్చి బిజెపిని దూషించడం రేవంతరెడ్డికి అలావాటయ్యిందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో అకాలవర్షంతో పంట నష్టపోయిన రైతులపై లేకపోవడం సిగ్గుచేటన్నారు. రేవంతరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కితీసుకొని ప్రధాని, మంత్రులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సని సంపత్ రావు, జిల్లా కార్యదర్శి దాడి సంతోష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, వొళ్లే తిరుపతి, రాజాం మహంతకృష్ణ, పట్టణ మండల ప్రధాన కార్యదర్శిలు గుడ్ల సతీష్, పడాల శ్రీధర్, మామిడి ఉమేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి కుమార్, సబ్బు మల్లయ్య, కోశాధికారి గాధసి సతీష్, కార్యదర్శులు పోగుల రాజు, శిలారపు మహేష్, ముంజ రాజేంద్రప్రసాద్, బీజేవైఎం నాయకులు ఉప్పు కిరణ్, ఎర్రోల్లా శ్రీకాంత్, పడాల శ్రీనివాస్, బొడ్డుపల్లి సంపత్, మధుకర్, అంజి, సదానందం, హరీష్, సదయ్య, దినేష్, ఆకాష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చలకు మేము సిద్ధం, టైం ప్లేస్ డిసైడ్ చేయండి

-అవినీతికి కేరాఫ్ గా పని చేసింది మీరే
-దొంగే దొంగ అన్న చందంగా ఉంది మీ వ్యవహారం
-మీ అవినీతి నీ తట్టు కో లేకే పద్మావతి ఉత్తమ్ ను గెలిపించారు
-ల్యాండ్, లిక్కర్ వ్యాపారాల్లో అవినీతి మీది
-ఉత్తమ్ పద్మావతి లను విమర్శించే అర్హత నీకు లేదు
-విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి మాజీ ఎమ్మెల్యే బొల్లం ఆరోపణల పై ధ్వజమెత్తిన మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కాంగ్రెస్ నాయకులు

కోదాడ : నవంబర్ 02(తెలంగాణ పత్రిక)



నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం ఉత్తమ్ పద్మావతి దంపతులేనని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల అభివృద్ధి ధ్యేయంగా నిజాయితీతో పరిపాలన చేస్తున్న ఉత్తమ్ పద్మావతి దంపతులను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు లేదని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. ఆదివారం ఎర్నేని నివాసంలో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన నిరాధార అసత్య ఆరోపణలను ఖండిస్తూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉండే ఐదు సంవత్సరాల పాటు నియోజకవర్గంలో ల్యాండు సాండ్ లిక్కర్ దందా లపై కమిషన్లు బహిరంగంగా తీసుకున్నది ఎవరో కోదాడ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అన్నారు. కోదాడ నియోజకవర్గంలో జరిగిన అవినీతిపై అభివృద్ధిపై తాము చర్చలకు సిద్ధమేనని టైం ప్లేస్ డిసైడ్ చేసుకోవచ్చని సవాలు విసిరారు. కోదాడ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఎత్తిపోతల పథకాలకు రోడ్లకు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ వైద్యశాల ఆర్టీసీ బస్టాండ్కు అభివృద్ధి చేస్తున్న విషయం కనిపించడం లేదా అన్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నిరాధారణమైన అసత్య ఆరోపణలను మానుకోవాలని హితవు పలికారు. ఇటీవలే మీ చుట్టూ ఉన్నవారు సీఎం సహాయ నిధి కాజేసిన వ్యవహారం బయటపడలేదా అని ఘాటుగా విమర్శించారు. అవినీతి పై మాట్లాడుతున్న మీరు దొంగే దొంగ అన్న చందంగా ఉందని ఎద్దేవ చేశారు. కోదాడ నియోజకవర్గంలో ప్రజలు ఉత్తమ్ పద్మావతి పాలనలో ఎవరి పనులు వారు చేసుకుంటూ స్వేచ్ఛగా ఉన్నారన్నారు. మీ పాలన టి విసిగిన జనం ఉత్తం పద్మావతిని భారీ మెజార్టీతో గెలిపించారన్నారు. విమర్శలు మాని జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు,పారా వెంకటేశ్వర్లు, నెమ్మాది దేవమని, వంగవీటి శ్రీనివాసరావు, కర్రీ సుబ్బారావు, ఎండి ఖాజా మొయినిద్దీన్, రావెళ్ళ కృష్ణారావు వంటి పులి శ్రీనివాస్, మల్లు వెంకటరెడ్డి మల్లు నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు మేకపోతుల సత్యనారాయణ, కందరపోయిన పెద్ద వేలాద్రి, బొలిశెట్టి రాము, చిత్తులూరి భీమయ్య, మైలారం శెట్టి భాస్కర్ షేక్ ఇక్బాల్, లైటింగ్ ప్రసాద్ వెంకటేశ్వరరావు, అవిరే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనకి ప్రయత్నం అడ్డుకున్న ఎస్సై







ఓదెల నవంబర్ 03(తెలంగాణ పత్రిక)

ఆదివారం ఓదెల మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూరు పై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన చేసేందుకు ప్రయత్నించడంతో అడ్డుకున్న ఎస్ఐ దీకొండ రమేష్ మరియు పోలీసులు ఈ సందర్భంగా కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని భయంతో ఏం చేయాలో అర్థం కాక ఓట్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి భయంతో ఆపరేషన్ సింధుర్ గురించి అనుచిత వ్యాఖ్యలను చేసినందుకు తీవ్రంగా ఖండిస్తున్నామని ఉప ఎన్నికల్లో మైనార్టీలను తన వైపుకు తెంపుకోవడం కోసమే ఇంకో కొత్త నాటకానికి తెరలైపోయారని దానికి ఉదాహరణ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారో తనకే తెలియకుండా మాట్లాడుతున్నారని అజారుద్దీన్ ఇండియా కి క్రికెటర్ కెప్టెన్ గా ఉండి ప్రపంచకప్ తెచ్చాడని చెప్పడం ఆసియాస్పదమని రాష్ట్రంలో అకాల వర్షం వల్ల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఒక ఎమ్మెల్యే కూడా తన నియోజకవర్గాలలో రైతులకు భరోసా కల్పించకుండా ప్రచారంలో తిరుగుతున్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మళ్లీ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రజలు ముఖం మీద అడుగుతున్నారని అన్నారు. మీకు ప్రజల పైన రైతుల పైన చిత్త శుద్ధి ఉంటే ఈ అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు 35 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని అలాగే కూరగాయలు పండిస్తున్న రైతులకు కూడా నష్టపరిహారం చెల్లించాలని మరియు నల్లబడ్డ వడ్లను చరుతులు లేకుండా తడిసిన వడ్లను ఏలాంటి మ్యాచర్ లేకుండా కొనుగోలు చేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓదెల మండల శాఖ తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ కొలనూర్ జిల్లా నాయకులు తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మెడుదుల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, మండల కార్యదర్శి కొత్తం శ్రీనివాస్ రెడ్డి, శాతల్ల కుమార్ , మెరుగు కృష్ణ,బూత్ అధ్యక్షులు కోక్కుల శ్రీకాంత్,క్యాత0 మల్లేష్, బేరం తిరుపతి, చీదురు సాగర్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మణుగూరు బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసిన, కాంగ్రెస్ గుండాలను, వెంటనే అరెస్టు చెయ్యాలి

-వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని.
-టీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు

లక్ష్మీదేవి పల్లి మండల రిపోర్టర్ నవంబర్ 2 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి :- ప్రజాస్వామ్యంలో దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి నీతిమాలిన చర్యలు మానుకోవాలని ఈరోజు మణుగూరులో జరిగిన సంఘటన గతంలో రేగ కాంతారావు, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇలాంటి చర్యలు ఏ రోజైనా చేపట్టా రా! రాజకీయంగా ఎదుర్కోలేని దమ్ము లేని నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూ బి ఆర్ఎస్ కార్యకర్తలను భయభ్రాంతులను చేయాలనుకుంటే ఒక్కొక్క బి ఆర్ఎస్ కార్యకర్త అగ్గి కాగడాల మారి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని లక్ష్మీదేవి పల్లి మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మరియు మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచ్ తాదూరి రజాక్, మండల ప్రచార కార్యదర్శి బట్టు కనకరాజు , మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, గోనె సురేష్, రాజవరపు మురళి, తంబళ్ల శ్రీనివాస్ ఆకురాతి నరేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని హెచ్చరించడం జరిగింది.

## జె.ఎ.సి.వర్కింగ్ ప్రెసిడెంట్ గా సురేందర్ సన్నీ

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 02 (తెలంగాణ పత్రిక)



మార్వాడీ గో బ్యాక్ జెఎసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దపల్లికి చెందిన బొంకూరి సురేందర్ సన్నీని నియమించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి తెలిపారు. ఈ మేరకు ఆదివారం సన్నీకి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ సన్నీ మాట్లాడుతూ గుజరాత్, రాజస్థాన్ నుండి వచ్చిన మార్వాడీలు స్థానికుల వ్యాపార, ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మార్వాడీల వల్ల రాష్ట్రంలో అనేక రంగాల్లో స్థానికులు ఉపాధి కోల్పోయారని అన్నారు. మార్వాడీల ఆగడాలను అడ్డుకుని స్థానికంగా ఉన్న వివిధ వర్గాల వారికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన పిడమర్తి రవికి సన్నీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లమ్మ ఆలయంలో దొంగతనం

ముధోల్,నవంబర్2(తెలంగాణ పత్రిక):



ముధోల్ మండలంలోని కారేగాం గ్రామంలో శనివారం రాత్రి ఎల్లమ్మ ఆలయంలో గుర్తు తెలియని దొంగలు దొంగతనంకు పాల్పడ్డారు. స్థానికులు , ఆలయ నిర్వాహకుల కథనం ప్రకారం ఎల్లమ్మ ఆలయం తాళం పగులగొట్టి అమ్మవారి మెడలో ఉన్న మంగళసూత్రం, వెండి కన్నులతోపాటు అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలు, రెండు వేల నగదు దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే ఆలయం ముందర ఉన్న హుండీని దొంగలు తాళం పగులగొట్టి దొంగతనంకు ప్రయత్నించినప్పటికీ హుండీ తెరుచుకోలేదు పోవటంతో వదిలి వేళ్ళి పోయారని గ్రామస్థులు తెలిపారు.

## "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం'



సదాశివనగర్, నవంబర్2(తెలంగాణ పత్రిక):

శుక్రవారం జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆపరేషన్ సింధూర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీజేపీ జిల్లా శాఖ పిలుపు మేరకు సదాశివ నగర్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. అలాగే ఆర్మీ జవాన్లకు వెంటనే క్షమాపణ చెప్పాలని లేదంటే తర్వాత జరగబోయే పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని కోరుతు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లానాయకులు, మండలనాయకులు, వివిధ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మత్స్యగిరి గుట్ట స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

-ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొంటారు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 2.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. శ్రీ శ్రీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త ఈతప రాములు మీడియాతో మాట్లాడుతూ. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా 3న ఉదయం 11గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, జరుపబడునని, 4న సుదర్శన నారసింహ ఇష్టి, 5న చక్రతీర్థం, గరుడ వాహన సేవ కార్యక్రమాలను నిర్వహించనున్నామని వేలాది మంది భక్తులు బ్రహ్మోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులు అతిరథ మహానులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బోనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, కల్యాణ మహోత్సవం లో పాల్గొంటారని. అధిక సంఖ్యలో భక్తులు మండలం పరిధిలోని ప్రజలు పాల్గొని స్వామివారి కల్యాణ వేడుకను విజయవంతం చేయాలని మీడియా ద్వారా మత్స్యగిరి గుట్ట ధర్మకర్త ఈ తాప రాములు కోరారు.

# మృతుని కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

-జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 02. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, బాధిత కుటుంబానికి అండగా నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్, గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన, మాదాటి నారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరచి, పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన, జాటోతు హుస్సేన్ నాయక్. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామపార్టీ అధ్యక్షుడు బూరుగు సాయికుమార్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యం సురేష్, కోల శ్రీనివాస్, పూజారి అఖిల్, ముత్యం మహేష్, బత్తుల కోటయ్య, అనంతుల సందీప్, పూజారి అజయ్, గంధసిరి దిలీప్, వల్లాల సందీప్, ముంజాల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్ రావును పరామర్శించిన ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



దుబ్బాక, నవంబర్02(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని హైదరాబాద్ కోకాపేటలో క్రిస్ విల్లాలోని వారి నివాసంలో ఆదివారం పరామర్శించడం జరిగిందని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేఆర్ భీమసేన, జాతీయ మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్ లతో కలిసి వారిని పరామర్శించారు. అనంతరం సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యనారాయణ రావు అకాల మృతి పట్ల చింతిస్తున్నామని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ముబాషీర్, ప్రధాన కార్యదర్శి జర్నలిస్ట్ పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్, మహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంత లో తుకాల మోసం లబోదిబో మంటున్న కొనుగోలు దారులు



మోతె నవంబర్ 2 తెలంగాణ పత్రిక

మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామం లో ప్రతి అధివారం సంత జరుగుతుండగా చుట్టూ పట్టు గ్రామాల ప్రజలు సంతలో కూరగాయలు మొదలు కొని వట్టి చేపలు అల్లం వెల్లి పాయలు ఉల్లిగడ్డలు రక రకాల పండ్లు పప్పు దినుసులు కొనుగోలు చేయడం జరుగుతుంది రేటు లో కొంత తగింపు చేసికొని నచ్చిన ధరను అడిగి మరి కొనుకోలు చేసే వినియోగ దారులకు ఒక కూరగాయలు వ్యాపారి కాంటలు వేసే తరాజు లో తేడాలు గమనించిన కొంతమంది రెండు చిన్న సైజులో ఉన్న టమాటలను కాంట వేయగా పావు కిలో పైన ఉన్నట్లు గుర్తించడం తో మోసం జరిగినట్లు సంతలో గొడవకు దిగారు వెంటనే ప్రతి ఒక్కరి కాంటలు తనిఖీ చేయాలని కోరారు షావు యజమాని కస్టమర్లు పై విరుసుకపడి నచ్చిన తీరుగా కొనుగోలు దారులపై మండిపడుతున్న తీరుకు మోసం చేసి మా పై గొడవ పడుతావా అంటు పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు తుకాల కొలతల అధికారులు స్పందించి సంతలో జరిగే మోసాలను గుర్తించి మోసకారుల ఆటకాట్టించాలని పలువురు కోరుతున్నారు.

# మణుగూరు బిఆర్ఎస్ కార్యాలయం పై దాడిని తీవ్రంగా ఖండించిన

-బి ఆర్ ఎస్ జిల్లా నాయకురాలు అంతర్జాతీయ క్రీడాకారిణి సింధు తపస్వి

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 2 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కాంగ్రెస్ పార్టీ గుండాలు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మీద దాడి, ఫర్నిచర్ ధ్వంసం చేయడం హేయమైన చర్య. జిల్లాలో ప్రతిపక్షం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిరోజు ప్రజాపాలన లో అభివృద్ధికి నోచుకొని అన్ని అంశాల పైన ప్రశ్నిస్తూనే ఉన్నారు. జిల్లావ్యాప్తంగా జిల్లా అధ్యక్షుడిగా కాంతారావు, పిలుపుతో డిజిటల్ క్యాంపెనింగ్ పేరుతో జిల్లాలో ఉన్న రహదారుల పైన గుంతలు పూడ్చాలి అని ఆందోళన చేశారు అది చూసి జిల్లా యంత్రాంగం స్పందించింది. సి ఎస్ ఆర్, నిధులు విడుదల చేయాలని మణుగూరు బి టి పి ఎస్, మందు ధర్నాకి



పిలుపునివ్వడంతో అదే రోజు బి టి పి ఎస్ సి ఈ, కలెక్టర్,కి సి ఎస్ ఆర్, నిధులు 2.5 కోట్లు చెక్ అందించడం జరిగింది ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు చూసి తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు అభివృద్ధిలో పోటీపడాలి అంతేగాని దాడులు చేస్తూ పార్టీ కార్యాలయం ధ్వంసం చేయడం వల్ల అభివృద్ధి జరగదు. దాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి, కేసు నమోదు చేసి జైలులో వేయాలి. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూనే ఉంటాం ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం.

# సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 02

ఆపరేషన్ సింధూర్,బీజేపీ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు కథలాపూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి తెలిపారు. ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కథలాపూర్ మండల కేంద్రంలో కోరుట్ల ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం రోడ్డుపై నిలబడి బీజేపీ నాయకులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ,ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని



కోరుతూ నిరసన తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు కార్యక్రమంలో గాందారి శ్రీనివాస్,కథలాపూర్ మహేష్, కాసోజీ



ప్రతాప్,కల్లెడ ప్రసాద్,కంటే రాజం,ఆరే శివ,నరేందర్,ప్రవీణ్ శ్రీధర్,అనీల్,శ్రీకర్,వీరేందర్, సురేష్,కిషోర్,శ్రీకాంత్,సాయిరెడ్డి, రాజేష్,సాంతారం,వినోద్,సత్యం,మహేష్ పాల్గొన్నారు.

# విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి..

-సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా

తల్లాడ తెలంగాణ పత్రిక నవంబర్2

తాడిత పీడిత ప్రజల రాజ్యం కోసం విప్లవ ఉద్యమంలో పనిచేస్తూ బూటకపు ఎన్కౌంటర్లకు, రాజ్య హింసకు, భూస్వామ్య ,పెట్టుబడుదారి వర్గాల శత్రుదాడులకు ప్రాణాలర్పించిన విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్ట లేనివని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాఅన్నారు.తల్లాడ పట్టణంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 7 వరకు విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని “అమరవీరుల సంస్మరణ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ8 దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో స్వదేశీ పాలకులు దేశంలో కులం, మతం, పేదరికం, నిరుద్యోగాన్ని రూపుమాపి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి



ప్రభుత్వాలు స్వదేశీ ,విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు మోకరిల్లి దేశ సంపదను అప్పనంగా కట్టబెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, ప్రజల్లో కుల,మత విద్వేషాలను రగిలించి, ప్రజల ఐక్యతను, దేశ లౌకిక వ్యవస్థ మనుగడను, ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నదని అన్నారు. ఇటీవల రాష్ట్రంలో కురిసిన మొంథా తుఫాన్ వలన నష్టపోయిన ప్రజలను రైతాంగాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఇండ్లు కూలిపోయిన పేదలకు పక్క ఇండ్లు నిర్మించాలని, పంట నష్టపోయిన రైతులకు



ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా విప్లవోద్యమ వీరుల స్ఫూర్తితో దోపిడీ, పీడన, కుల,మత, ఆర్థిక అసమానతలు లేని నూతన ప్రజాతంత్ర విప్లవం కోసం జరిగే వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా నాగేశ్వరావు రామకృష్ణ వెంకటి కిషోర్ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు సత్యం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## 1లక్ష 30 వేల రూపాయల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ

(తెలంగాణ పత్రిక నవంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం : పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం 14వ వార్షికోత్సవం సందర్భంగా డిఆర్పిసి భవనం నందు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు . రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు



పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లో విజయం సాధించేలా కృషి చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ రాజకీయంగా లేరని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు . అనంతరం సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగరాజు , మోతుకూరు జానకి రాములు , ఉదారి గోపాల్ రావు , బండారు వెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణమూర్తి , రచ్చ రామారావు , పిల్లలమర్రి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బీఆర్ఎస్ కార్యాలయంలో జెండా గద్దెను ధ్వంసం చేసి, కార్యాలయ భవనం మీద దాడి చేసిన కాంగ్రెస్ గుండాల తీరును బిఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం

-బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి,

ములుగు( తెలంగాణ పత్రిక)నవంబర్ 2,జిల్లా బ్యూరో,

పక్కా ప్రణాళికతో బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి చేసి, ఫ్లెక్సీలు చింపి, ఫర్నిచర్ ధ్వంసం చేసి నిప్పు పెట్టిన కాంగ్రెస్ గుండాలు తీరును త్రీవంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి - మా మాజీ జెడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ




అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వం,కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 15 రోజుల క్రితం రోడ్లు అద్వానంగా ఉన్నాయని డి. యం టి నిధులు ఏమైనాయని, మాజీ ఎమ్మెల్యే రేగాకాంతారావు ప్రశ్నించడంతో ఈరోజు కాంగ్రెస్ గుండాలు బిఆర్ఎస్ కార్యాలయం పై, బిఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులు చేశారని ఆమె ఆరోపించారు. ఇలాంటి దాడులు చేస్తే సహించబోమని ఆమె హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
సోమవారం,
నవంబర్ 03 2025
కరీంనగర్



## సంగారెడ్డి పట్టణంలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి పోరంపర్ బెటర్ అధ్యక్షుడు శ్రీధర్ డిమాండ్

సంగారెడ్డి నవంబర్ 02 (తెలంగాణ పత్రిక)ప్రతినిధి......



సంగారెడ్డి లోని ప్రభుత్వ తార డిగ్రీ కళాశాల హాస్టల్ నుంచి వస్తున్న డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని పోరంపర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన హాస్టల్ వద్ద డ్రైనేజీ నీటిని పరిశీలించి, మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. డ్రైనేజీ నీటి వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఒక డ్రైనేజీ సంగారెడ్డి లోని వివిధ కాలనీలకు పాడుతుంది కాబట్టి ప్రతి ఒక్క రెండు కాలనీలకు ముప్పుగా మారిందని ఇలాంటి అప్పుడు ఈ డ్రైనేజీ ని మున్సిపల్ అధికారులు వెంటనే పట్టించుకోని డ్రైనేజీ వ్యవస్థ సమకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అసలే వర్షాలు పడడంతో మురికి కాలువలు పారడంతో దోమలతో కూడినటువంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ఆయన వివరించారు. ఇకనైనా అధికారులు డ్రైనేజీ మంచినీటి సమస్యను పరిష్కరించే విధంగా సంగారెడ్డి పట్టణంలో చూడాలని ఆయన వివరించారు.

## గోపాలదిన్నె రిజర్వాయర్ వద్ద కోట్ల రూపాయల కలప ధ్వంసం

-వన్యప్రాణులకు తీవ్ర హాని- సెక్రటేరియట్ ప్రిన్సిపల్ చీఫ్ ఇన్నోవేటర్ ఫారెస్ట్ అధికారి సువర్ణకు ఫిర్యాదు

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (తెలంగాణ పత్రిక):



వనపర్తి జిల్లాలోని కలవరాల శివారులో గల గోపాలదిన్నె రిజర్వాయర్ సమీపంలో పెద్ద ఎత్తున కలప నరికి సొమ్ము చేసుకున్న ఘటన కలకలం రేపింది. సుమారు 20 ఎకరాల మేర ఏపుగా పెరిగిన విలువైన కలపను ధ్వంసం చేయడంతో పాటు అక్కడ నివసిస్తున్న వన్యప్రాణుల జీవవాసాన్ని కూడా భంగం కలిగించారు. కోట్ల రూపాయల విలువైన ఈ కలపను నాశనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సెక్రటేరియట్ నుండి వచ్చిన ప్రిన్సిపల్ చీఫ్ ఇన్నోవేటర్ ఫారెస్ట్ అధికారి సువర్ణకు శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు చేశారు. 50 సంవత్సరాలుగా పెరిగిన ఈ అడవిలో జింకలు, నెమళ్లు, అడవి పందులు, కుందేళ్లు తదితర వన్యప్రాణులు నివసించేవని సమాచారం. ఈ కలపను ధ్వంసం చేయడం వల్ల వన్యప్రాణులకు హాని కలిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆదివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఫారెస్ట్ అధికారి సువర్ణ మాట్లాడుతూ, "జంతువులకు ఎలాంటి హాని కలిగించకుండా చూడాల్సిన బాధ్యత మనందరిదే. ఫారెస్ట్ భద్రతను కాపాడటంలో ఎటువంటి రాజీ ఉండకూడదు" అని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఈ ధ్వంసం జరిపినవారు అదే గ్రామానికి చెందిన కా.రెడ్డి, ఉమేష్ రెడ్డి, వెంకట్రామారెడ్డి, రంగారెడ్డి అని శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని వనపర్తి రేంజ్ ఆఫీసర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి విస్తృత ప్రచారం

- ప్రచారంలో అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో రవికుమార్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజక వర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 2.





ఓయూ కాలనీ లోనీ డ్రీమ్స్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా షేక్ పేట్ డివిజన్, ఓయూ కాలనీ లోనీ డ్రీమ్స్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ వాసులతో నిర్వహించిన ఉపఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు నిజమైన మార్పు కోసం జూబ్లీహిల్స్ ఉపన్నికలలో బీజేపీ ఓటు వేయడానికి సిద్ధంగా ఉండాలని, బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదు వారి గత పదేళ్ల విఫలమైన పాలన అని, రాష్ట్రాన్ని అప్పుల కుప్ప గా మార్చారని , ఈ కాంగ్రెస్ గడిచిన 2 ఏళ్ల పాలనలో పేద ప్రజలను హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సెటిలెంట్లు , దందాకు పాల్పడుతున్నారని అన్నారు, దేశం , రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధిని, సంస్కరణలను , బడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఓటు వేసే ముందు ఒకసారి ఆలోచించి మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తు పై వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

## తులసి కళ్యాణం అంగరంగ వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం

-అన్నప్రసాద వితరణతో భక్తి సందడిగా కార్యక్రమం

వనపర్తి జిల్లా పెబ్బేరు, నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)



కార్తీకమాస ద్వాదశి పర్వదినం సందర్భంగా వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో తులసి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పట్టణంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య దంపతులు భీమిశెట్టి శ్రీనివాసులు, నిర్మల ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం భక్తి వాతావరణంలో సాగింది. ఆలయ అర్చకులు కిట్టు స్వామి ఉదయం మహాదేవుడికి రుద్రాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలోని ఉసిరి చెట్టు కింద తులసి చెట్టుతో కలసి ఉసిరి చెట్టుకు కళ్యాణం జరిపారు. తర్వాత సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించగా, భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు వితరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు డి. మహేష్, యువనేత రాజేంద్రప్రసాద్, సభ్యులు శ్రీధర్, నవీన్, నాగరాజు, చిన్నరాజు, వినోద్, సందీప్, యాదగిరి శెట్టి, శ్రీకాంత్, శ్రీనివాసులు, పద్మజ, స్రవంతి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

నవంబర్ 2 (తెలంగాణ పత్రిక)




మోంథా తుపాన్తో వరి, పత్తి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50 వేలు, అలాగే నీట మునిగిన ఇళ్లకు తక్షణసాయం కింద రూ.50 వేల సహాయాన్ని అందించాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో మాట్లాడారు తుపాన్తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల 47 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు.రెండు లక్షల 57 వేల మంది రైతులకు నష్టం వాటిల్లిందని తెలిపారు.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురు వరదల్లో కొట్టుకుపోయి మరణించారని,16,500 ఇల్లు కూలిపోయాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయన్నారు.అనేక ప్రాంతాల్లో ధాన్యం పూర్తిగా తడిసి మొలకలు వచ్చాయని అలాగే వరి నెలవాలిందని, పత్తి చెట్లపై తడిసిపోయి బూజు పట్టిన పరిస్థితి ఉందన్నారు.తడిసిన వరి, పత్తిని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని,మానేరు పరివాహక ప్రాంతాల్లో కొట్టుకపోయిన మోటార్లు,విద్యుత్ తీగలు,పిడుగుపాటుతో చనిపోయిన ముగజీవాలకు పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## ఏపూరు గ్రామానికి చెందిన ఇస్లావత్ శ్రీకాంత్ మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 2. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, ఏపూరు గ్రామానికి చెందిన, ఇస్లావత్ శ్రీకాంత్, పూర్తిస్థాయిలో మతిస్థిమితం లేనట్టుగా ప్రవర్తించే ఇతను, గూడూరు మండల కేంద్రంలో ని ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీల మార్గమధ్యంలో, మద్యం సేవించి మృతి చెందినట్లుగా సమాచారం. అటుగా వెళుతున్న కాలనీ వాసులు గుర్తించి, ఏపూరు గ్రామ వాసి ఇస్లావత్ శ్రీకాంత్ గా సమాచారం. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అర్హులైన వీర శివ లింగాయత్లకు ప్రభుత్వ పథకాలు ఎంపీ సురేష్ శేఖర్



సంగారెడ్డి నవంబర్ 02 తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి ప్రతినిధి.....

జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ ఆదివారం సంగారెడ్డి మండలం కలబుగుర్ పరిధిలోని మంజీరా డ్యాం వద్ద వీర సేవ లింగయ్య సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన భోజన కార్యక్రమంలో మాట్లాడుతూ, అర్హులైన వీరశైవ లింగాయత్లకు ప్రభుత్వ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్లాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అందరూ పాల్గొన్నారు.

## బుగ్గ జాతరలో ప్రోటోకాల్ పాటించని ఎండోమెంట్,స్థానిక మండల అధికారులు

-బీజేపీ నేతల ఆరోపణ



మంచాల నవంబర్ 02 (తెలంగాణ పత్రిక):-

బుగ్గ జాతరలో ఎండోమెంట్,స్థానిక మండల అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని మంచాల మండల బిజెపి నాయకులు ఆరోపించారు.ఆదివారం మంచాల మండల బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఆరుట్ల లో జరిగే బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆర్థిక స్నానం ఉత్సవ ఆహ్వానం బుగ్గ జాతర వాల్ పోస్టర్లో బీజేపీ ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి పోటో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యం అని అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా అధికార పార్టీ కార్యక్రమంగా నిర్వహించడన్నీ పై అధికారులకు పిర్యాదు చేస్తాం అని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు మారగొని శ్రీశైలం,పాండాల జంగయ్య గౌడ్,చివురల పాండు,ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి,ప్రకాష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ, ఆర్థిక సాయం

-ఎల్లవేళలా కార్యకర్తలకు అండగా భాజపా

-బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి



ఆత్మకూరు నవంబర్ 02, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన దళిత మోర్చా నాయకులు కోడెపాక రాజు తల్లి కోడెపాక నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.సిరంగి సంతోష్ కుమార్ ఆర్థిక సహాయం పంపగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి నర్సమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్ మాజీ మండల అధ్యక్షులు సదానందం నకినబోయిన రమేష్ కొమ్ముల ప్రవీణ్ వేల్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.